# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 153 | 01 శుక్రవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిసున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 సంబర్లకు


## పిల్లల దత్తతలో జాగ్రత్తలు తీసుకోవాలి

### - మంత్రి సీతక్క సూచన

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. శుక్రవారం కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పిల్లల దత్తత కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో పిల్లల తల్లులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు.

## త్వరలో ట్రైబల్ వర్సిటీ క్యాంపస్ నిర్మాణం

### - రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు
### - ప్రధాని పర్యటనపై కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)



సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. రూ. 7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ. 3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు.

## తమిళనాడులో విజయ్ పార్టీ కీలకం కానుందా?

### - మే 4న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
### - డీఎంకే గెలుస్తుందని అంచనా వేసిన అత్యధిక సర్వేలు
### - మెజారిటీకి స్వల్ప దూరంలో నిలుస్తుందని మరికొన్ని సర్వేల అంచనాలు



(నేషనలిస్ట్ వాయిస్)

దీనితో విజయ్‌తో సంప్రదింపులకు అన్నాడీఎంకే ప్రయత్నిస్తున్నట్లు కథనాలు234 స్థానాలు కలిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చే నెల 4వ తేదీన వెల్లడి కానున్నాయి. ఎగ్జిట్ పోల్ సరళిని చూస్తే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే మరోసారి అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. కొన్ని సర్వేలు డీఎంకే మేజిక్ ఫిగర్‌కు కొద్ది దూరంలో ఉంటుందని అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో సంప్రదింపులు జరపడానికి సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. వివరాలు 2లో

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి

### - కార్మికుల పట్ల కనీస సానుభూతి లేని మోడీ- హక్కులపై దాడి చేస్తున్నకేంద్ర ప్రభుత్వం
### - సిపిఐ జనగామ జిల్లా అద్యక్షుడు రాజిరెడ్డి

జనగామ,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలే మిన్నగా భావిస్తున్నదని సిపిఐ జనగామ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజిరెడ్డి అన్నారు. కార్మికుల పట్ల బిజెపికి కనీస సానుభూతి కూడా లేకుండా పోయిందన్నారు. మేడే సందర్భంగా ఆయన కార్మికులకు అభినందనలు తెలిపారు. కోట్లాది మంది కార్మికుల వేతనాలపై, ఉపాధిపై, హక్కులపై దాడి చేస్తున్నది. లేబర్‌కోడ్ల ద్వారా జాతీయ కనీస వేతనం పేరిట రోజుకు రూ. 178 కన్నా తక్కువ వేతనాలు ఇవ్వకూడదంటున్నది. వివరాలు 2లో

## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

### - ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం
### - టిఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)



'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది.

## బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే



### - కేంద్రం అధికార దుర్వినియోగం చేసినా ప్రజలు మావెంటే
### - వీడియో సందేశం విడుదల చేసిన మమతా బెనర్జీ

కోల్‌కతా,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 226 కంటే ఎక్కువ సీట్లను టీఎంసీ గెలుస్తుందని స్పష్టం చేశారు. 'మా-మాటి-మానుష్' స్ఫూర్తితో టీఎంసీ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పశ్చిమ బెంగాల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మమతా బెనర్జీ ఓ వీడియో సందేశం పోస్టు చేశారు.ఎన్నికల ఫలితం ఇప్పటికే తమ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని రంగంలోకి దించినా.. విజయం మాత్రం టీఎంసీదే అని తేల్చి చెప్పారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ అంచనాలపైనా మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. ఎగ్జిట్ పోల్ గణాంకాలను బీజేపీ కార్యాలయం నుంచే విడుదల చేశారంటూ ఆరోపణలు గుప్పించారు. వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

### - తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి
### - తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్ /అమరావతి, ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. వివరాలు 2లో

## నేనసలే మంచి వాడిని కాను

### - ఇరాను అణు ఒప్పందానికి రావాల్సిందే - అప్పటి వరకు శాంతి ఒప్పందం కుదరదు- మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)




దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరించారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. వివరాలు 2లో

## నాకొచ్చే రూ.1 లక్ష వేతనం ట్రస్టులకు ఇస్తా: వి.హనుమంతరావు

### - తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా రెండేళ్ల పాటు ఉంటానన్న వీహెచ్
### - తాను అడిగితే కాంగ్రెస్ పార్టీ ఏదీ కాదనలేదన్న వీహెచ్
### - తనకు పార్టీ మారే అవసరం, అలవాటు లేదన్న వీహెచ్

(నేషనలిస్ట్ వాయిస్)


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా తనకు నెలకు రూ. 1 లక్ష వేతనం వస్తుందని, తన రెండేళ్ల పదవీ కాలంలో వచ్చే మొత్తాన్ని ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్న విద్యార్థుల కోసం ఇస్తానని వి. హనుమంతరావు ప్రకటించారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌ను తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా (బీసీ సంక్షేమం, అభివృద్ధి) నియమించిన విషయం తెలిసిందే. వివరాలు 2లో



## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

### - ప్రపంచంతో పోటీ పడేలా యూనివర్సిటీలు
### - విద్యాధికారులకు సీఎం చంద్రబాబు సూచన

అమరావతి,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)



రాష్ట్రంలోని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని ఉన్నతాధికారులకు ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలతో రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలు పోటీ పడేలా చర్యలు తీసుకోవాలని వారిని సీఎం చంద్రబాబు ఆదేశించారు.గురువారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య తదితర శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. క్వాంటం టెక్నాలజీ కోర్సు ఆంధ్రా యూనివర్సిటీ ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# సంపాదకీయం

## శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్న పాలకులు !

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మిక లోకాన్ని తట్టి లేపిన విప్లవకారుడు శ్రీశ్రీ. అయితే దేశంలో ఐటి విప్లవం వచ్చిన తరవాత పాలకులు కార్మికులను పట్టించుకోవడం మానేశారు. నేటికీ వారి బతుకులు ఛిద్రం అవుతున్నా కనీసం పలకరింపులు, సానుభూతి వచనాలు లేవు. ఇప్పుడు కార్మికులంటే కేవలం కర్మాగారాల్లో పనిచేస్తున్నవారే కాదు. రోడ్డుమీద పడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కార్మికులే. వారికి ముఖ్యంగా ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదు. ఆకాశ హర్మ్యాలను కడుతున్నా.. కుటుంబానికి దూరంగా ఊడిగం చేస్తున్నా కూలీ తప్ప పెద్దగా ప్రయోజనాలు కలగడం లేదు. వీరందరికీ ప్రధానంగా ఆరోగ్య వసతి, పెన్షన్ పథకాలు కలగాలి. పనిచేసే ప్రతి ఒక్కరినీ కార్మికులుగా చూడాలి. వారికి విద్య,ఆరోగ్య, పెన్షన్ భద్రత వంటి కనీస సౌకర్యాలు కలగాలి. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. పాలకులంతా ఎసి కార్లలో, విమానాల్లో తిరుగుతూ.. ఎసి బంగలాల్లో నివస్తున్నారు. వీరికి సామాన్యుల కష్టాలు తెలియడం లేదు. ప్రజలు కట్టిన పన్నులతో జల్సాలు చేస్తున్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే. ఆ శ్రమే వెట్టిచాకిరికి గురవుతోంది. శ్రామికుడు దోపిడీకి గురవుఉతన్నాడు. పరిస్థితులు ఇలాగే ఉంటే.. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయని గుర్తించాలి. ఉద్యమాలు పుట్టుకొస్తాయి. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో చాలా ఆలస్యంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాము. 1923 మే 1వ తేదీన మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి ఈ వేడుకలను జరుపుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలు పెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. కార్మిక దినోత్సవం సందర్భంగా చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. అలాగే సంక్షేమ పథకాల అమలుకు, నిరసన ప్రదర్శనలకు మే 1వ తేదీ వేదికగా మారింది. ముఖ్యంగా మేడే రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం చేస్తున్నాం. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. మనదేశంలో అసంఘటిత రంగం పూర్తిగా నిరాదరణకు గురవుతోంది. నిర్మాణ, వ్యవసాయ, గిర కార్మిక రంగాలు పూర్తిగా వెలివేయ వడ్డాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి పాలకులు ముందుకు రావాలి. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఇప్పుడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. అందుకే అనేక సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు. అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. అందుకే ప్రైవేట్ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు. ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైనవి శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

మొదటిపేజీ తరువాయి

అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# నేనసలే మంచి వాడిని కాను

మొదటిపేజీ తరువాయి

'బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు . కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది (జా ఎసజీని బిInబతిసీనిబ). అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకీతో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్‌లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయ లేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, ట్రంప్ తన ఏఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై- (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగు తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధి ంచాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం నివేదించింది. ఈ కథనం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశ ఓడరేవులను సుదీర్ఘకాలం పాటు దిగ్బం ధించడానికి సిద్ధం కావాలని ట్రంప్ జాతీయ భద్రతా అధికారులను ఆదేశించారు. ఇరాన్ చిత్తశుద్ధితో చర్చలు జరపడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 20 ఏళ్ల పాటు నిలిపివేసేలా, ఆ తర్వాత కఠినమైన ఆంక్షలను అంగీకరించేలా బలవంతం చేయాలని ఆయన ఆశిస్తున్నారని ఆ కథనం తెలిపింది. అమెరికా తమ దేశ నౌకలను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాన్ సముద్రపు దొంగతనంగా అభివ ర్ణించింది. ఈ వివాదంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు, భద్రతా మండలికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవాని అధికారికం గా ఫిర్యాదు చేశారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ వాణిజ్యంలో చట్టవిరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు.

# బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

మొదటిపేజీ తరువాయి

తమ పార్టీ కార్యకర్తలు, నేతల్లో భయాందోళనలు సృష్టించేందుకు బీజేపీ సంఖ్యలను తారుమారు చేసిందని మండిపడ్డారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో తన మద్దతుదారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. రెండో దశ ఎన్నిక వేళ తన నియోజకవర్గం భవానీపూర్‌లో రాత్రంతా దాడులు జరిగాయని మమతా ఆరోపించారు. ఓట్ల లెక్కింపు నాడు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా కోరారు. రాష్ట్ర ప్రజలంతా ఐక్యంగా ఉండి లెక్కింపును నిశితంగా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో విజయం టీఎంసీదే అని మరోసారి స్పష్టం చేశారు మమతా బెనర్జీ. కాగా, బుధవారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిశాయి. దీంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదల అయ్యాయి. అందులో మెజారిటీ పోల్స్.. బీజేపీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నాయి. దీనిపై మమతా బెనర్జీ స్పందిస్తూ వీడియో సందేశం రిలీజ్ చేశారు.

# నాకొచ్చే రూ.1 లక్ష వేతనం ట్రస్టులకు ఇస్తా: వి.హనుమంతరావు

మొదటిపేజీ తరువాయి

ఈరోజు ఆయన మాట్లాడుతూ, తన పదవీ కాలం రెండేళ్ల పాటు ఉంటుందని, ప్రతి నెల రూ.1 లక్ష వేతనం వస్తుందని తెలిపారు. ఈ మొత్తాన్ని పేద విద్యార్థులకు అందించేలా ట్రస్టులకు ఇస్తానని హామీ ఇచ్చారు. తనకు కీలక పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఏది అడిగినా కాంగ్రెస్ పార్టీ కాదనలేదని పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ టిక్కెట్ అడిగితే, రాజీవ్ గాంధీ తనపై అభిమానంతో రెండుసార్లు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా రెండుసార్లు ఈ ప్రాంతానికి వచ్చినట్లు తెలిపారు.రాజీవ్ గాంధీ చనిపోయిన తర్వాత కూడా తనను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించిందని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా కులగణనను గ్రామగ్రామానికి తీసుకువెళతానని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే రేవంత్ రెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకువెళతానని అన్నారు. ప్రధాని మోదీ ఓబీసీలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. తనకు పార్టీ మారే అవసరం, అలవాటులేదని, ఏ పార్టీలో ఉన్నానో ఆ పార్టీలోనే ఉంటానని అన్నారు.

# తమిళనాడులో విజయ్ పార్టీ కీలకం కానుందా?

మొదటిపేజీ తరువాయి

డీఎంకే, అన్నాడీఎంకేలు మేజిక్ ఫిగర్‌కు దగ్గరగా ఆగిపోతే, విజయ్ పార్టీ కీలకంగా మారుతుందని భావిస్తున్నారు. విజయ్ పార్టీకి 4 నుంచి 30 సీట్ల వరకు వస్తాయనే అంచనాలు వెలువడ్డాయి. యాక్సిస్ మై ఇండియా ఒక్కటే టీవీకే పార్టీ 98 నుంచి 120 సీట్ల వరకు గెలుచుకుంటుందని తెలిపింది.యాక్సిస్ మై ఇండియా అంచనాల ప్రకారం విజయ్ పార్టీ 98 నుంచి 120 సీట్లు గెలుచుకుని, డీఎంకే నేతృత్వంలోని కూటమితో సమానంగా నిలుస్తుందని తెలిపింది. డీఎంకే - కాంగ్రెస్ కూటమి 92 నుంచి 110 సీట్లు, ఎన్డీయే 22 నుంచి 32 సీట్లు గెలుచుకుంటాయని అంచనా వేసింది.ముఖ్యమంత్రి పదవికి విజయ్ అత్యంత ప్రాధాన్యత కలిగిన అభ్యర్థిగా 37 శాతం మద్దతుతో నిలిచారని, 35 శాతం మద్దతుతో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే స్వల్పంగా ముందున్నారని కూడా ఈ ఎగ్జిట్ పోల్ తెలిపింది. యువ ఓటర్లలో టీవీకేకు బలమైన మద్దతు ఉందని వెల్లడించింది. 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయసున్న తొలిసారి ఓటు వేస్తున్న వారిలో 68 శాతం, 20 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న వారిలో 59 శాతం, 30 నుంచి 39 ఏళ్ల మధ్య వయసున్న వారిలో 45 శాతం మద్దతు విజయ్‌కి ఉందని సర్వే అంచనా వేసింది.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి

మొదటిపేజీ తరువాయి

ఇంతకంటే ఎక్కువ వేతనాలను ఏ యాజమాన్యం ఆచరణలో చెల్లించదు. 300 లోపు కార్మికులు పని చేసే సంస్థలను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఈ 300 కార్మికుల సంఖ్యను తమ ఇష్టానుసారం పెంచుకునే హక్కును రాష్ట్రాలకు కట్టబెట్టింది. రాష్ట్రాల్లో ఉన్న వివిధ సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసి గుత్తాధిపత్యాన్ని కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకున్నదని ఆరోపించారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో రెగ్యులర్ ఉద్యోగాలకు తిలోదకాలిచ్చే విధానాలను అమలు చేస్తున్నది. ఈ పేరిట అతి తక్కువ వేతనాలతో కార్మికులను దోపిడీ చేయడానికి కార్పొరేట్ యాజమాన్యాలకు బిజెపి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తున్నదని మండిపడ్డారు వీటికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు పెంచాల్సి ఉందన్నారు. సంఘటిత రంగ కార్మికులు సంక్షేమ పథకాలు, సమగ్ర చట్టం చేయాలని,ప్రభుత్వ పథకాల్లోని అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్ష, వెలుగు, ఉపాధి హామీ, 108, 104, ఆయుష్, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వివిధ పథకాల్లోని వారిని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ చేశారు. ఈ పథకాల్లోని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల చేత రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి పని చేయించుకోవడం శ్రమ దోపిడీ అని, అందర్నీ రెగ్యులర్ చేయాలని అన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం చెల్లించాలని అన్నారు. శ్రామిక మహిళల హక్కులు కాపాడాలని, మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వాలని, పరిశ్రమల్లో ప్రమాదాలు నివారించి భద్రతా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# 10 ఫలితాలలలో త్రివేణి ప్రభంజనం

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30(నేషనలిస్ట్ వాయిస్):







ఎస్.ఎస్.సి ఫలితాలలో ఎప్పటిలాగే త్రివేణి విద్యార్థులు తమ సత్తా చాటారు. టాప్ మార్కులను సాధించి తమ ప్రతిభను చూపారు. ప్రగతి ఫలాల తెలంగాణాలో రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుంధిభి మ్రోగించారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ పత్రిక ప్రకటనను విడుదల చేసారు. తమ విద్యార్థులు గత ఎస్.ఎస్.సి గ్రేడుల్లో మేమే, నేటి మార్కుల్లో కూడా మా త్రివేణి ముందంజలో ఉందని నిరూపించుకుంది. ఎస్.ఎస్.సి మార్కుల ప్రకారం 600కి మార్కులు 595 మా విద్యార్థిని లక్ష్మిశెట్టి నేహ (హాల్ టికెట్ నెంబర్:2631118553), 592, 591, 591, 587, 586, 586, 586, 586, 585, 585, 585, 585, 584, 583, 583, 583, 583, 583, 583, 582, 582, 582, 582, 581, 581, 581, 581, 581, 581, 581, 581, 580 32 మంది, 570 పైన సాధించిన వారు 81 మంది సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలు సాధించి త్రివేణిని మొదటి స్థానంలో నిలిపారు. కొత్తగూడెంలోని త్రివేణి హైస్కూల్లో 600 మార్కులకు గాను బైరెడ్డి అక్షయ శివాని 592 మార్కులు, పి.అక్షయ్ 586, కె.వర్షిత 586, టి.కుందనిక 585 మార్కులను సాధించి కొత్తగూడెం త్రివేణి ఖ్యాతిని చాటిచెప్పారు. 580 పైన ఐదుగురు, 570 పైన 17 మంది, 550 పైన 57 మంది, 500 పైన 198 మంది సాధించారని డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంతో పాటు జిల్లా రాష్ట్రస్థాయిలో తన కంటూ ఒక ప్రత్యేకతను త్రివేణి కలిగి ఉందన్నారు. అనుభవం అంకిత భావం గల బోధనా సిబ్బంది ఉండటంవలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య అభినందలను తెలియజేసారు.

# గిడ్ల పరంజ్యోతి రావు ఆకస్మిక మరణం దళిత జాతికి తీరనిలోటు

## -భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30(నేషనలిస్ట్ వాయిస్):



సీనియర్ దళిత నాయకుడిగా మాజీ జెడ్పిటిసి సభ్యుడిగా దివంగత గిడ్ల పరంజ్యోతి రావు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆకస్మిక మరణం దళిత జాతికి తీరని లోటు అని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఐటిఐ వెనుక గల అంబేద్కర్ నగర్లో గురువారం గిడ్ల పరంజ్యోతి రావు పార్థివ దేహానికి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన సంఘ నాయకులతో వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనంగా ఉండి సంతాపాన్ని ప్రకటించారు. నివాళులు అర్పించిన వారిలో సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సబ్బారపు మధుసూదన్ చిన్ని, రాష్ట్ర ఉపాధ్యక్షులు అపరబాలు అల్లి శంకర్, రాష్ట్ర కార్యదర్శి టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు గుండా రమేష్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతోటి పాల్, అంబేద్కర్ సంక్షేమ బాట జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు పల్లా జాన్ రాజశేఖర్, గుండేటి వీరభద్రం, బిందె పుష్పరాజ్, దాసరి శ్రీనివాస్, జిల్లా నాయకులు బొమ్మెర అశోక్, మచ్చ పృథ్వీ రాజ్, ఉప సర్పంచ్ పోలూరు శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు కనకరాజు, దాసరి అశోక్, పురుషోత్తం లతోపాటు మహిళా నాయకు రాళ్లు, కార్పొరేటర్ ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, కుంచె లావణ్య, కరీష రత్నకుమారి, రోహిణి, భవాని తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా కూర్మ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

## భారీగా తరలివచ్చిన భక్తజనం

తూప్రాన్, ఏప్రిల్, 30. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:




తూప్రాన్ శివారులోని రామాలయం సమీపంలో వెలసిన అతి పురాతన స్వయంభూ శ్రీ కూర్మ నరసింహ స్వామి దేవాలయంలో జయంతి సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. బుధవారం, గురువారం రెండు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలకు భక్తులు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరై స్వామివారి కృపను కోరుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆంజనేయ స్వామికి చందన విలేపనం, ఆకు పూజ, ధ్వజారోహణం, సుదర్శన హోమం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ఓడి బియ్యం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నప్రసాదాన్ని బజారు రూపేష్ సమర్పించారు. నిర్వాహకులుగా కంటాయపాలెం వేణుగోపాల్, ఆలయ పురోహితులు అహోబిలం ప్రవీణ్ కీలక పాత్ర పోషించారు. ఈ మహోత్సవం భక్తి, సంప్రదాయం, ఐక్యతకు నిదర్శనంగా





నిలిచిందని భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు సబిత నాగేష్ ముదిరాజ్, బొడ్డు జోత్స్న వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మాజీ శివంపేట ఎంపీపీ కల్లూరు హరికృష్ణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, సీనియర్ పాత్రికేయులు లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్, నాగుల వేణుగోపాల్ గౌడ్, బీజేపీ నాయకులు తాటి విట్టల్ మహేష్ గౌడ్, సంఖ్య యాదగిరి సాయి బాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీ వైష్ణవ సంఘం సభ్యులు చూర్ణం విద్యా సాగర్, తిరునగరి డాక్టర్ ప్రదీప్ సింహ సుధా కర్, విష్ణు, శ్రీధర్, రాము తదితరులు హాజరై ఉత్స వాలను విజయ వంతం చేశారు.




# తూప్రాన్‌లో దత్తతపై అవగాహన

తూప్రాన్, ఏప్రిల్, 30. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మహిళ, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ, మెదక్ జిల్లా ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపాలిటీలో దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనాథ పిల్లలను, పిల్లలు లేని తల్లిదండ్రులు న్యాయపరంగా దత్తత తీసుకునే విధానంపై ×జణూ (అంగన్వాడీ) టీచర్ల సౌజన్యంతో వివరించారు. దత్తత ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలు, చట్టపరమైన అంశాలు, పిల్లల సంక్షేమం వంటి విషయాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా దత్తతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపీడీవో సతీష్, సబ్ ఇన్స్పెక్టర్ గంగరాజు, జఎజ హాస్పిటల్ సూపరింటెండెంట్ అమర్ సింగ్ పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# తూప్రాన్ మున్సిపాలిటీలో 30.06% ఇంటి పన్ను వసూళ్లు

తూప్రాన్, ఏప్రిల్, 30. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:



రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను చెల్లింపుదారులకు 2026-27 ఆర్థిక సంవత్స రానికి ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు 5 శాతం రాయితీ కల్పించిన విషయం తెలిసిందే. ఈ రాయితీ కాలం ముగిసే నాటికి తూప్రాన్ మున్సిపాలిటీలో మొత్తం 30. 06 శాతం పన్ను వసూళ్లు నమోదైనట్లు గౌరవ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. పన్ను చెల్లింపుదారులు రాయి తీని వినియోగించుకొని ముందుగానే తమ బకాయిలను చెల్లించడం వల్ల ఈ స్థాయి వసూళ్లు సాధ్యమ య్యాయని ఆయన పేర్కొన్నారు. ఇంకా పన్నులు చెల్లించని వారు వీలైనంత త్వరగా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డుల జారీ

## భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

## నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30(నేషనలిస్ట్ వాయిస్):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన జర్నలిస్టులకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జారీ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని, ముఖ్యంగా జిఓ.నెం. 252లో పేర్కొన్న నియమ నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా నిజాయితీతో పరిశీలన చేపట్టి అర్హులైన వారికి మాత్రమే కార్డులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధుల సేవలను గౌరవిస్తూ వారికి అవసరమైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# బాధిత కుటుంబాలను పరామర్శించిన " మనాల "

**ఏర్గట్ల ఏప్రిల్ 30 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల: మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం లింగారెడ్డి తండ్రి బద్దం గంగారెడ్డి, అలాగే కల్లెడ పురుషోత్తం నాయనమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పరామర్శలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, బాల్కొండ మండల అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెండ్ల రమేష్, నాగేంద్రనగర్ సర్పంచ్ సందే రంజిత్, రవి రెడ్డి, బలే శ్రీనివాస్, అశ్వక్ భాయ్, ఎండీ మునీర్, జూంగల గణేష్, రొక్కెడ సంజీవ్, దొబ్బల మహేష్, రాకేష్, నందు తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో బీజేపీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

**తూప్రాన్, ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్):**



భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మున్సిపాలిటీలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్ హాజరై ప్రసంగించారు. పట్టణ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు బొల్లం సత్యనారాయణ, మన్నే స్వామి, చందా అశోక్, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ సంకే యాదగిరి, సీనియర్ నాయకులు సాయి బాబా గౌడ్, తాటి విఠల్, సాయిబాబా యాదవ్, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, సిద్ధిరాములు, టౌన్ జనరల్ సెక్రటరీ పోతరాజు శరత్, బాసంపల్లి సంపత్ గౌడ్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు నవీన్ ముదిరాజ్, బద్రి, దేవత సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఘన చరిత్రను, జనసంఘ్ కాలం నుండి పార్టీ ఎదుగుదలకు నాయకులు చేసిన కృషిని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని తెలిపారు. దేశ భద్రత, సమగ్రత కోసం ఆర్టికల్ 370 రద్దు వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొంటూ, ముస్లిం మహిళల సాధికారత కోసం ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం వంటి చారిత్రాత్మక చర్యలను ఆయన ప్రస్తావించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ముఖ్యంగా బూత్ స్థాయిలో పార్టీని బలపర్చాలని పిలుపునిచ్చారు.

# నేడు తూప్రాన్ లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**తూప్రాన్, ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని కింది వాడ ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహోత్సవం శుక్రవారం (01-05-2026) ఉదయం 7 గంటల నుండి ప్రారంభమై పలు వైదిక కార్యక్రమాలతో భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తనుంది. ఈ సందర్భంగా వేద స్వస్తి, గోపూజ, ఆవాహిత స్థాపిత పూజ, గర్త సంస్కారము, షోడశ తత్త్వన్యాస హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు నిర్వహించబడతాయి. ఉదయం 9 గంటల 56 నిమిషాలకు స్వాతి నక్షత్రం, మిథున లగ్నంలో యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలన వంటి ముఖ్య కార్యక్రమాలు జరుగనున్నాయి. అనంతరం ధృగ్బలి, దేవతా దర్శనం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి, పెద్దమ్మ తల్లి మరియు పెద్దిరాజుల మహాకళ్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. మహోత్సవం అనంతరం కలశోదక మార్జనం, మహాదాశీర్వచనం, ఋత్విక సన్మానం కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు. ఈ వైదిక కార్యక్రమాలను ప్రముఖ పండితుడు శ్రీ కాసుల రాధాకృష్ణ శర్మ (సిద్ధాంతి) ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవం తూప్రాన్ పట్టణంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంచుతూ, భక్తులకు విశేష పుణ్యఫలాన్ని అందించనుంది. ఈ సందర్భంగా ముదిరాజు సంఘం నాయకులు మాట్లాడుతూ, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మనసా, వాచా, కర్మణా భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని పిలుపునిచ్చారు. వస్తు, ద్రవ్య, దాన, శారీరక సహకారాలతో ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# పదవ తరగతి ఫలితాల లో ఆర్బిట్ ప్రభంజనం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో అత్యధికంగా ఎం.సాయి కిరణ్ రెడ్డి 576, ఎల్. గగనశ్రీ 573, టీ. ప్రచురిత 570, కే. సుస్మిత 570, ఏ, తిరుపతి 570 మార్కులు సాధించారు. 129 మంది విద్యార్థిని, విద్యార్థుల లో 570 కి పైగా ఐదుగురు, 560 కి పైగా 19 మంది, 550 కి పైగా 31 మంది, 540 కి పైగా 44 మంది 500 కి పైగా 94 మంది విద్యార్థిని, విద్యార్థులు మార్కులు సాధించారు. సబ్జెక్టుల వారీగా గరిష్టంగా తెలుగులో 100, హిందీలో 100,ఇంగ్లీషు లో 96, మ్యాథమెటిక్స్ లో 100, జనరల్ సైన్స్ లో 98, సోషల్ లో 99 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్య క్రమంలో ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్, మహేష్, చంద్రమోహన్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీనివాస్, శ్వేత, రజిత, రాధిక, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# గ్రామానికి వన్నెతెచ్చిన విద్యార్థిని విద్యార్థులు...





## కష్టపడే తత్వం ఉపాధ్యాయుల శ్రమ ఫలితం ఈ మార్కులకు కారణం ఉపాధ్యాయులు లేకుంటే మా శ్రమకు ఫలితం లేదంటున్న విద్యార్థినీ విద్యార్థులు.

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని గోనుగోప్పుల గ్రామంలోని వీడిసి ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన విద్యార్థినీ విద్యార్థులు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతూ కష్టపడి చదివి అరుదైన ఫలితాలు సాధించి అందరి మన్నెన పొందిన విద్యార్థిని విద్యార్థులకు మరియు ప్రధానోపాధ్యాయులకు ఈరోజు సన్మానించడం జరిగింది. ఉన్నత పాఠశాలలో అధ్యాపకుల బృందం శ్రమకు ప్రతిఫలంగా విద్యార్థులు సాధించిన మార్కులు గర్వకారణం కెలవత్ రఘు 575 మార్కులతో, రెండవ స్థానంలో చిక్కాల సంజన 570 మార్కులతో, మూడవ స్థానంలో బసకొండ అభినయ్ 563 మార్కులతో, నాలుగవ స్థానంలో ముస్కాన్ ఫిర్దోస్, ఐదవ స్థానంలో సుంచ హర్షవర్ధని 552 మార్కులతో, బసకొండ వర్ష 550 మార్కులు సాధించారు. 500 మార్కులక పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఆస్మ బేగం, హుస్సేన్ బి ఆసియా బేగం, మనవత్ నందిత, కెలావత్ నవీనీత, కొమ్ము మధుప్రియ, గట్టు భార్గవి, ఎర్రగోల్ల చందన, గోపరి నవ్యశ్రీ , నీలం వర్షిత, మలావత్ సంధ్య, కొమ్ము రిషిత, బసకొండ విగ్నేష్, గోలి లక్ష్మీ నర్సయ్య, కెలావత్ అరుణ్, భూక్య వినోద్, నేనావత్ సురేష్, 500 లోపు వచ్చిన విద్యార్థులు పకీర సనా, మలావత్ స్నేహిత, భూక్య గౌతమ్, మేకల వర్షిత్, బండారి రాహుల్, రమావత్ ఆర్తిక, కెలవత్ రాకేష్, భూక్య అర్చన, షేక్ హుస్సేన్ బి, ఫకీరా మహేక్, అఫ్జల్ ఆజాం, కొమ్ము దేవేందర్, ముద్దుల జగదీష్, కొమ్ము నేశ్విక, దేశ బోయిన అభిరామ్, కెలావత్ లక్ష్పతి అరుదైన మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో విడీసీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.






# కలెక్టరేట్ లో చలివేంద్రం ప్రారంభం

- డిఆర్డిఏ, టీజీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు, ఉద్యోగుల కోసం వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ), తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా కలెక్టరేట్ లో ప్రజలు, ఉద్యోగుల సౌకర్యార్థం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చలివేంద్రంలో చల్లని నీటితో పాటు ఓఆర్ఎస్ అందు బాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డివో మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డీఆర్డీవో లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస స్వామి, టీజీవో నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో గురుకులం విద్యార్థుల అద్భుత ప్రతిభ

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పదో తరగతి (ఎస్ఎస్‌సి 2026) ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ బి.రాజారావు గురువారం తెలిపారు. పరీక్షలకు మొత్తం 76 మంది విద్యార్థులు హాజరవ్వగా, వారిలో 71 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. పాఠశాల 93.4 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయిందన్నారు. విద్యార్థుల్లో పి.మనోజ్ కుమార్ 574 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానాన్ని. బి.అనిత్ కుమార్ 560 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎం.నిఖిల్ థామస్ 553 మార్కులతో తృతీయ స్థానాన్ని పొందారన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 14గా నమోదు కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.







# ఆటో దొంగను అరెస్టు చేసిన కెయుసి పోలీసులు

## - రూ.50 వేల విలువ గల ఆటో రికవరీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

నేరస్తుడి పేరు: పల్లకొండ రాజ్ కుమార్, తండ్రి: ఓదెలు, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: ఎరుకల, వృత్తి: ఆటో డ్రైవర్ ఆర్/ఓ మల్కపూర్ గ్రామం, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా.

కేసు వివరాలను కెయుసి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.రవి కుమార్ తెలుపుతూ గత సంవత్సరం 2025-అక్టోబర్ నెలలో జరిగిన ఆటో దొంగతనం కేసులో నేరస్తుడిని ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించి పట్టుకోవడం జరిగింది. ఆటోను రికవరీ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. నేరస్తుడు 2025-అక్టోబర్ లో భారీ వర్షాలు కురిసిన సమయంలో 2,3 రోజుల పాటు పెగడపల్లి డబ్బాల ఏరియాలో ఉంటూ గుండ్ల సింగారం రోడ్డు సుందరయ్య నగర్ కాలనీలో ఇంటి ముందు పార్కింగ్ చేసిన నెంబర్ ాా36 ాా4027 గల ఆటోను దొంగతనం చేయుటకు రిస్క్ చేసి వర్షాలు తగ్గడంతో తేది: 30-10-2025 వ రోజు ఉదయం 05:00 గంటల సమయంలో దొంగతనం చేసి తన గ్రామానికి




తీసుకొని వెళ్లి కిరాయిలకు నడుపుతున్న క్రమంలో నేరస్తుడిని పట్టుకోవడం జరిగింది. ఇట్టి కేసును చేధించిన కెయుసి ఎస్సై విజయ్ కుమార్, ఎఎఓ సల్మాన్ పాషా, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్స్ అహ్మద్ పాషా, నర్సింగరావు, రవి ప్రసాద్, కానిస్టేబుల్స్ రాజశేఖర్, జితేందర్ లను ప్రత్యేకంగా కెయుసి ఇన్స్పెక్టర్ ఎస్. రవి కుమార్ అభినందించారు.

# కిట్స్ వరంగల్ క్యాంపస్ లో ఈసీఐఈ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్, కె. శివాని పదవీ విరమణ







**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్) లోని స్టాఫ్ క్లబ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈసీఐఈ) ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ కె. శివాని పదవీ విరమణ మహోత్సవ వేడుకలను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ వివిధ హోదాల్లో 30 సంవత్సరాలు ప్రొఫెసర్, డాక్టర్ కె. శివాని సేవలందించారని సగర్వంగా తెలిపారు. కె. శివాని డీన్ అకడమిక్ అఫైర్స్, హెడ్ ఈసీఐ డిపార్ట్‌మెంట్, ఇతర కళాశాల ప్రిన్సిపాల్ గా, ప్రొఫెసర్ ఐ/సి హెచ్‌ఎంపీ వంటి వివిధ హోదాల్లో సేవలందించారని అన్నారు. ఆమె ఏ పాత్ర పోషించినా, దానిని ఆమె గొప్ప నిబద్ధత అంకిత భావంతో చేసింది. ఆమె సమయపాలన పాటించే, నిబద్ధత కలిగిన, అద్భుతమైన విశిష్టమైన కెరీర్ మంచి అధ్యాపకురాలు నిర్వాహకురాలు, క్రమశిక్షణ గౌరవాన్ని కాపాడుకునే వ్యక్తి, అని అన్నారు. ఆమెకు మంచి మానవత్వం ఉంది. డిపార్ట్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ కు ఆమె చేసిన కృషి అద్భుతమైనది. ఆమె పోషించిన ప్రతి పాత్రకు ఆమె గొప్ప న్యాయం చేసింది. ఆమెకు మంచి మానవత్వం ఉంది. మహిళా సాధికారతకు ఆమె ఉత్తమ నాయకురాలు. ఆమె నైతికంగా బలంగా సాంకేతికంగా ఉన్నతంగా ఉంది. పరిపాలనకు మా సంస్థకు విధేయురాలు. ప్రిన్సిపాల్ సంతోషకరమైన పదవీ విరమణ జీవితం డాక్టర్ కె శివాని ఉండాలని అధ్యక్ష వ్యాఖ్యలతో ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ అండ్ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, సంయుక్తంగా ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా డాక్టర్ కె శివాని సంస్థకు చేసిన అంకిత భావ సేవలను అభినందించారు. డాక్టర్ కె. శివానికి సంతోషకరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని యాజమాన్య సభ్యులు ఆశీర్వదించారు.

# శ్రమజీవుల కృషికి వందనం మే డే శుభాకాంక్షలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా మే డే వేడుకలు ఘనంగా నిర్వహించ బడు తున్నాయి. సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రమజీవులకు ఈ రోజు అంకితం చేయబడింది. వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంస్థలు కార్మికుల హక్కులు, సంక్షేమం, గౌరవం కోసం కృషి చేయాలని పిలుపునిస్తూ శ్రమజీవుల సేవలను ప్రశంసిస్తూ వారికి మే డే శుభాకాంక్షలు. కార్మికుల కష్టం వల్లే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది మే డే సందర్భంగా కార్మికుల హక్కుల పరిరక్షణ, సమాన వేతనం, భద్రతా చర్యలు వంటి అంశాలపై, కార్మికులందరూ అవగాహన కలిగి ఉండాలి.

# చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**బాపట్ల : ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్) :**

బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో రైల్వే స్టేషన్ దగ్గర కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో పోపూరి సత్య మరియు కృతి ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని సహకారంతో గురువారం 750 మంది బాటసారులకు,ప్రయాణికులకు మజ్జిగను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకట అశ్విని మాట్లాడుతూ...వేసవిలో మండుతున్న ఎండల తీవ్రతకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు.కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో రాబోయే రోజుల్లో మరింత మందికి మజ్జిగను పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రదీప్,ఇతర వాలంటీర్లు పాల్గొన్నారు.





# శ్రామిక వర్గానికి ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

## - కార్మికులారా ఏకంకండి

## - ఏఐఎఫ్ టి యు నాయకులు చంద్రగిరి శంకర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30**

**(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర నాయకులు ఏఐఎఫ్టియు కామ్రేడ్ చంద్రగిరి శంకర్ మే డే 140 వ ప్రపంచ కార్మిక దినోత్సవ ని పురస్కరించుకొని కార్మిక శ్రామిక వర్గానికి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ల ను మార్చి కార్పొరేట్ల కు వారి ఆస్తులను పెంపొందించుకోవడానికి రూపొందించాయి కేంద్ర ప్రభుత్వం సంస్థలైన విమానాయం నౌకాయానం రైల్వే బుకింగ్ ఎల్ఐసి డిఫెన్స్ బొగ్గు భూగర్భ ఖనిజ సంపద కార్పోరేట్ల కు శక్తులకు దోచి పెట్టడాన్ని సరియైనది కాదని తన ఆవేదనను వ్యక్తం చేశారు 8 గంటల పని దినం రద్దుచేసి 12 గంటల పని విధానం తెచ్చి పెట్టడాన్ని ఉత్పత్తిలో సర్వీసులో సేవ రంగాల్లో మరో మనుషులను తెచ్చే విధానాన్ని రద్దు చేయాలని కార్మిక హక్కుల కోసం పోరాడాలని కోరారు. సింగరేణి కార్మిక వర్గానికి శ్రామిక వర్గానికి ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు, విప్లవ అభివందనాలు తెలియజేశారు.

# లోకేశ్ పక్కా ప్రణాళిక గుణాత్మక మార్పులు: పల్లా

**అమరావతి,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)**

విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విజన్, పక్కా ప్రణాళికతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడిందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఏపీలో పదో తరగతి ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో ఏపీ టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాసరావు స్పందించారు. మంత్రి నారా లోకేశ్ అమలు చేసిన 100 రోజుల ప్రణాళికతో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడం అభినందనీయమని ఏపీ టీడీపీ చీఫ్ చెప్పారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం పెరగడం విద్యా రంగంలో పురోగతికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు రావడంతోపాటు బాలికలు ముందుండటం శుభపరిణామం అని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# పేదల సమస్యలపై పోరాడే యోధుడు శ్రీనివాసరావు

## - వికాస్ నగర్ కాలనీ వారి అభినందన సభలో వక్తలు

## - మే డే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ఆత్మీయ అభినందన సభలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**






పేదల సమస్యలపై నిరంతరం పోరాడే యోధుడు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు అని పలువురు వక్తలు కొనియాడారు. హన్మకొండ వికాస్ నగర్ కాలనీలో గురువారం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. మేడే సందర్భాన్ని పురస్కరించు కుని కాలనీలో ఏర్పాటు చేసిన ఈ అభినందన సభకు ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి అధ్యక్షత వహించగా పలువురు కాలనీ ప్రముఖులు పాల్గొని శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో కమ్యూనిస్టులు ముందుం టారని అన్నారు. ప్రజలకు ఎక్కడ ఏ సమస్య ఎదురైనా కమ్యూనిస్టులే నిలబడుతారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలో పని చేయడం అంటే త్యాగాలతో కూడుకున్న పని అన్నారు. అలాంటి పార్టీలో అంచె లంచెలుగా ఎదిగారని అన్నారు కమ్యూనిస్టులు రక్త సంబంధం కంటే వర్గ సంబంధమే గొప్పదని బావిస్తారని అన్నారు. శ్రీనివాసరావు విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా ఎదిగారని కొనియాడారు. నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మాట్లా డుతూ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తక్కల్లపల్లి శ్రీనివాసరావు డి క్లాసిఫైడ్ కావడం సమాజం గర్వించదగిన విషయ మన్నారు. ఆటో మొబైల్ ఇంజనీరింగ్ లో పట్టా తీసుకున్న మార్క్సిస్ట్ దృక్పథంతో మాట్లాడుతూ ప్రముఖ కమ్యూనిస్టు నాయకునిగా సోషల్ ఇంజనీర్ గా ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. సమాజ సేవే ధ్యేయంగా సామాజిక దృక్పదము లక్ష్యంగా మానవతావాదంతో అన్ని వర్గాల ప్రజల శ్రేయస్కు కృషి చేస్తున్న సోషల్ ఇంజనీర్ అని తెలిపారు. వికాస్ నగర ప్రముఖులు శ్రీనివాస రావు తమ కాలనీలో నివాసం ఉండటం కాలనీకి గర్వ కారణం అన్నారు. ఆయన ఏ స్థాయిలో ఉన్నా తమ కాలనీ అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, చైతన్య దంపతులను పూలమాలలు, మెమెంటోతో వికాస్ నగర్ కాలనీ వాసులు కాలనీ అభివృద్ధి కమిటీ తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ నగర్ కాలనీ అధ్యక్షులు పులి వీరారెడ్డి, పరపతి సంఘం అధ్యక్షులు ఎస్ వి. పాపారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బంక సంపత్, కాలనీ ప్రముఖులు బాసెట్టి మల్లయ్య, రాంచందర్, హరి కిషన్, విజయ్ పాల్ రెడ్డి, కుమారస్వామి, ఈశ్వరయ్య, ఎం. శేఖర్, లక్ష్మి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, ఎస్ కే. బాష్ మియా, నాయకులు ఆదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, తోట బిక్షపతి, మోతె లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్టెపాక రవి, ఆరెల్లి రవి ఆధ్వర్యంలో ప్రజా నాట్యమండలి కళాకారులు తమ ఆటా, పాటలతో ఉత్తేజపరిచారు.

# దేశంలోనే పటిష్టమైన కేడర్ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి)





**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్),**

దేశంలోనే పటిష్టమైన కేడర్ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన అధ్యక్షతన గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు, ఫిర్యాదులు, అభ్యర్ధనలను స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి సమస్య పరిష్కరమయ్యేలా కృషి చేస్తున్నానని బాబ్జి తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గ స్థాయిలో 20 మందికి మంజూరైన రూ 12,23,652 రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ తెలుగుదేశం గురించి విమర్శించే వాళు ళ్ళ ఎవరైనా డైరెక్టుగా చెప్పాలన్నారు. తెదేపా వారు ఇలా ప్రవర్తించాలని ఎవరైనా చెబితే అది పార్టీ చెప్పాలి కానీ ఎవరూ చెప్పడానికి సరిపోరన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఏయే ఆదేశాలు వస్తాయో వాటన్నింటిని నియోజకవర్గంలో తప్పనిసరిగా అమలుచేసి తీరతామని చెప్పారు. తెదేపా పట్ల, తెదేపా నాయకుల పట్ల ఎవరైనా అసభ్యంగా మాట్లాడితే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ ముందుకెళ్తుందని చెప్పారు. తెదేపా ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా జిల్లాలో కష్టపడి పనిచేసిన పలువురు నాయకులకు సింహభాగం పదవులు దక్కాయని తెలిపారు. యువ నాయకుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పదవులు దక్కని వారికి రాబోయే రోజుల్లో అనుబంధ సంఘాల్లో అవకాశాలు కల్పించనున్నారని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనున్నామన్నారు. తెదేపా ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఎక్కడ నిర్వహించినా నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో వెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. పామర్రు సమీపంలోని పమిడిముక్కల గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో మే డే కార్యక్రమాన్ని నిర్వహించ నున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, ఆకాశపు స్వామి, ముత్యాల సత్యనారాయణ, పద్మనాభుని మురళి, సబ్బివిసు కృష్ణమోహన్, బాజీ ,నల్లమిల్లి గోపిరెడ్డి, ముప్పిడి రమేష్, ముత్యాల శ్రీనివాస్, కాకర్ల సుభద్ర, దాట్ల జగన్నాథరాజు, పరిమి వీరభద్రరావు, పరిమి సురేష్, అబ్బిన వెంకటరావు, పోనుకుమాటి గంగరాజు, పసలపూడి రాంబాబు, మందాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

## - భక్తుల సౌకర్యార్థం అంకితభావంతో పనిచేస్తాం: జనసేన సీనియర్ నాయకులు గడ్డమనుగు రవికుమార్

**ద్వారకాతిరుమల:ఏప్రిల్ 3(నేషనలిస్ట్ వాయిస్)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల (చిన్న తిరుపతి) ఆలయ నూతన పాలక మండల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు జనసేన, కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ఘనంగా ప్రమాణ స్వీకారం**

ఆలయ చైర్మన్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా:గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కూటికలపూడి గోవిందరావురాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మిజనసేన సీనియర్ నాయకులు గడ్డమనుగు రవికుమార్హాజరై నూతనంగా బాధ్యతలు చేపట్టిన సభ్యులను పుష్పగుచ్ఛాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ద్వారకాతిరుమల క్షేత్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, సామాన్య భక్తులకు సైతం స్వామివారి దర్శనం సులభతరం అయ్యేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. తాము ఎల్లప్పుడూ ప్రజలకు, భక్తులకు అందుబాటులో ఉంటామని ఆయన స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి నాదెండ్ల మనోహర్ కి రవికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు మద్దతుగా నిలిచిన:జిల్లా అధ్యక్షులు గోవిందరావుఎంపీ పుట్టా మహేష్ కుమార్ఎమ్మెల్యే చిర్రి బాలరాజుజనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయినాయకులు సువర్ణ రాజుమరియు ప్రతి ఒక్క జనసేన నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే..

**దేవరకద్ర ఏప్రిల్ 30 (ప్రజా విక్షణం)**

మండల పరిధిలోని బసవయపల్లి గ్రామంలో గురువారము కురువ కృష్ణమ్మ సాయిలు ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. తదుపరి లబ్ధిదారులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. పేదెంటి కల సహకారం అయిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ గోవర్ధన్, విక్రమ్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

## - ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం
## - వీడ్కోలు సన్మానంలో డిజిపి శివధర్ రెడ్డి
## - కొత్త డిజిపి సివి ఆనంద్‌కు అభినందనలు

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమిలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్ల సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు. 'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. మంచి ఛాలెంజింగ్ అధికారి రాబోతున్నారు.. రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌కు అభినందనలు' అని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# జనగామ మున్సిపల్ కౌన్సిల్‌లో ఉద్రిక్తత

## - వైస్‌ఛైర్మన్‌కు గౌరవం ఇవ్వలేదంటూ బిఆర్ఎస్ ఆందోళన

జనగామ,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

జనగామలో శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలుకు వేదికపై కుర్చీ ఇవ్వలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. ఈ సమావేశం ప్రారంభమైన వెంటనే వైస్ చైర్మన్‌కు ప్రోటోకాల్ ప్రకారం స్థానం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది బీఆర్ఎస్ నేతలు స్వయంగా కుర్చీ తీసుకువచ్చి వైస్ చైర్మన్‌ను కూర్చోబెట్టడం పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చింది. వివాదం మరింత పెరగడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ ఆదేశాల మేరకు వేదికపై కూర్చున్న వైస్ చైర్మన్‌ను పోలీసులు కిందకు దించారు. ఈ చర్యతో బీఆర్ఎస్ నాయకులు మరింత అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కడమంచి బాలమణి ఈ వివాదంపై స్పందించారు. ఈ వేదికపై కూర్చోవడానికి ప్రత్యేక హక్కు లేదా నిబంధన లేమీ లేవని, కమిషనర్ మార్గదర్శకాల ప్రకారమే సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ ఘటనలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఈ వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు వేదిక ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వైస్ చైర్మన్‌కు కనీస గౌరవం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# కారంపూడి నగల దోపిడీ

## - పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

ల్నాడు,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

కారంపూడిలో పట్టపగలే దాడి చేసి బంగారు నగలు చోరీ చేసిన కేసులో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఎప్రిల్ 27న మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో బంగారు నగలు దుకాణాలకు అందించేందుకు వినుకొండకు చెందిన యక్కల శ్రీనివాసరావు కారంపూడి వచ్చారు. అతడిపై నలుగురు వ్యక్తులు దాడి చేసి రూ.కోటి విలువ చేసే ఆభరణాల సంచిని లాక్కెళ్లిన విషయం తెలిసిందే. ఎస్పీ కృష్ణారావు ఆదేశాలతో ఐదు బృందాలను నియమించి విచారణ చేపట్టారు. వినుకొండలో శ్రీనివాసరావు ఇంటి నుంచి బయలుదేరిన దగ్గర నుంచి చోరీ జరిగి, దుండగులు పారిపోయే మార్గాల్లో సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఘటన జరిగిన ముందురోజు నిందితులు కారంపూడిలోని పలు ప్రాంతాల్ని పరిశీలించినట్లు సీసీ ఫుటేజీలో గుర్తించారు. నిందితుల్లో ఒకరు గాంధీబొమ్మ సెంటర్లోని ఓ దుకాణంలో శీతల పానీయం తాగి ఫోన్‌పే చేశాడు. అతడి ఫోన్ నంబరు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. వీరికి వినుకొండ, కారంపూడి, పిడుగురాళ్లలో కొందరు సహకరించినట్లు గుర్తించి, వారి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. సాంకేతికత ఆధారాలతో నిందితుల్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# హన్మకొండ జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

## - జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించిన
## - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)





ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మిషన్ లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించ నున్న జాబ్ మేళాకు సంబంధించి పోస్టర్‌ను కలెక్టరేట్ లోని ఛాంబర్ లో హనుమ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాజ్ పాయ్ గురువారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 8, 2026న ఉమ్మడి వరంగల్ జిల్లాలో జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు తెలిపారు. నాక్ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సమీపంలో ఈ మేళా జరుగుతుందని చెప్పారు. ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ రంగానికి చెందిన పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నాయని వివరించారు. ముఖ్యంగా మార్కెటింగ్, సేల్స్, బ్యాంకింగ్, హెల్త్ కేర్, ఐటీ, బిజినెస్ ప్రాసెస్, కస్టమర్ సర్వీస్ తదితర రంగాల్లో ఖాళీలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా యువత పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని, అర్హతలకు అనుగుణంగా తమ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా లేదా పోస్టర్ లో ఇచ్చిన క్యూ ఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగార్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, ఆధార్, రెస్యూమ్ తో హాజరు కావాలని కోరారు. ఈ జాబ్ మేళా ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి కొత్త ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

## - రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా






ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30

(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధికారులను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అకాడమిక్ ప్యానెల్ విజిట్, ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో వసతుల ఏర్పాటు, ఆధార్/అపార్ నమోదు పురోగతి, బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు మరియు ఆదర్శ పాఠశాలల్లో 10వ తరగతి, ఇంటర్ లో అనుతీర్ణులైన విద్యార్థులకు శిక్షణ, అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో విద్యాశాఖ వారోత్సవాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, బాలురుబాలికలకు వేర్వేరు మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలను పూర్తిగా కల్పించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని, ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆధార్/అపార్ నమోదు తప్పనిసరిగా చేయాలని పేర్కొన్నారు. బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.అలాగే కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అనుతీర్ణులైన వారికి సమర్థవంతమైన శిక్షణ అందించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, డీఈవో గిరిరాజ్ గౌడ్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జిల్లా అధికారులతో సమావేశమై మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో అనుతీర్ణులైన విద్యార్థులకు రెమెడియల్ తరగతులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ తరగతులకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెమెడియల్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తదుపరి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను పెంచేందుకు 'బడిబాట' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వ హించాలని డీఈవోను ఆదేశించారు. విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, సమగ్ర శిక్ష ప్లానింగ్ కో..ఆర్డినేటర్ మహేష్, జీసీడీఓ సునీత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా ఢీకొన్న ఆటోలు

## - ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
## - ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

ఒంగోలు,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొన్న సంఘటన గురువారం ఉప్పుగుండూరు వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే.. జరుగుమల్లి మండలానికి చెందిన ట్రాలీ ఆటో.. ఉప్పుగుండూరు బైపాస్ నుంచి స్వగ్రామానికి వెళ్తోంది. మార్గంమధ్యలో ఉప్పుగుండూరు వద్ద ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్యాసింజర్ ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడ్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇకపోతే కర్నూలు నగరంలోని చెన్నమ్మ సర్కిల్ వద్ద ఉన్న జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొంది. ట్రాక్టర్ బోల్తా పడటంతో అందులో ఉన్న తండ్రీ కుమారులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు గాయపడిన వారిని చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. బస్సులో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ప్రమాదంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# పదో తరగతి పరీక్షా ఫలితాల్లో

## - నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన మమత ఇంగ్లీష్ మీడియం పాఠశాల

## - విద్యార్థులను అభినందించిన -పాఠశాల కరస్పాండెంట్- సబ్బితి బ్రహ్మయ్య

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్)

తాడేపల్లిగూడెం మండలం దండగర్రలోని మమత ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ సబ్బితి బ్రహ్మయ్య గురువారం తెలిపారు. పదో తరగతి పరీక్షకు మొత్తం 25 మంది విద్యార్థులు హాజరవ్వగా వారిలో 17 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించి, తమ పాఠశాల ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారని ప్రశంసించారు. పాఠశాల స్థాయిలో ఆర్.తరుణశ్రీ 600 మార్కులకుగాను 580 మార్కులతో ప్రథమ స్థానం, బి. పార్థు 579 మార్కులతో ద్వితీయస్థానం, పి.రవి 564 మార్కులతో తృతీయ స్థానం సాధించారని కొనియాడారు. వీరితోపాటు ఈ.అరుణ కిషోర్ 558, పి.మోహన 555,
ఏ.సత్య దుర్గ 554, పి.నవ్య శ్రీ 548, ఎస్.రేణుశ్రీ 546, కె.తనుష్ 544, వి.లాహిరి 543, కె.తరుణ్ కుమార్ 538, డి.దిలీప్ 534, పి.వి.డి భవాని 529, బి.నాగదేవి 524, బిఎస్. దుర్గా ప్రసాద్ 518, జి.జాహ్నవి 517, వి.హేమ గౌరీ 508, పి.రమ్య 491, యు.తేజ 481, టి.అజయ్ 459, ఎస్.రవి కుమార్ 448, సీహెచ్.వాసవి 436, పి.నిఖిల్ 425, ఎస్.సమీర్ 416, ఎం.భానుప్రసాద్ 337 మార్కులు సాధించారని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించి మెరుగైన ఫలితాలను సాధించడం అభినందనీయమని కొనియాడారు. అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిదేదీ లేదని తమ పాఠశాల విద్యార్థులు నిరూపించారని, అందుకు నిదర్శనమే తమ విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలన్నారు. నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధనే ఈ విజయానికి కారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి, సంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేసిన సరస్వతీ పుత్రులు, ఆణిముత్యాలను, ఇంతటి విజయానికి కారణమైన అధ్యాపకుల సేవలను కొనియాడారు. తమ పాఠశాలలో విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దటంతో పాటు విద్యార్థులు వేసే ప్రతి అడుగు వారి విజయానికి మెట్టుగా నిలవాలన్నదే తమ విద్యాసంస్థ లక్ష్యమని వివరించారు.



# పెట్టుబడుల హబ్‌గా ఏపి

## - టైటాన్ డిఫెన్స్ గ్రూప్ ప్రతినిధుల ఆసక్తి- మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో ప్రతినిధుల భేటీ

అమరావతి,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయిలో ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందిస్తామని ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే అనేక సంస్థలు ముందుకు వచ్చాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే పెట్టుబడుల హబ్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. సుస్థిరమైన, నమ్మకమైన, బలమైన కూటమి పాలనపై విశ్వాసంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. శుక్రవారం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో టైటాన్ డిఫెన్స్ గ్రూప్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. సచివాలయంలోని ఆర్ అండ్ బీ, ఐ అండ్ ఐ శాఖ కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా టైటాన్ డిఫెన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, సీఈఓ కె. గిరికుమార్, సంస్థ ప్రతినిధులు కలిశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న టైటాన్ కంపెనీ నిర్వాహకులు ఆసక్తి చూపించారు. ప్రస్తుతం ఏపీలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని టైటాన్ సంస్థ ప్రతినిధులకు మంత్రి వివరించారు. కర్నూలు ఎయిర్ పోర్టులో ఎమ్మార్వో, సిమ్యులేషన్ సెంటర్ల ఏర్పాటుకు ఈ సంస్థ ఆసక్తి చూపుతోంది. అలాగే, నంద్యాల జిల్లాలో డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు సంస్థ ప్రతినిధులు ఉత్సాహం చూపించారు. తమ సంస్థకు ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్, మైనింగ్, ట్రేడింగ్ వంటి బహుళ రంగాల్లో ఉన్న అనుభవాన్ని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఉత్పత్తి శ్రేణితో పాటు శిక్షణ, పరీక్ష, ధ్రువీకరణ, ఉన్నతీకరణ, ఆధునికీకరణ, నిర్వహణకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో తమకు అనుభవం ఉందని టైటాన్ గ్రూప్ నిర్వాహకులు తెలిపారు.



# 20పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం

## ఢిల్లీలో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణం

## క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్లు

## మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు గ్యారెంటీ

## ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణ

అమరావతి,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)



ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల వంటి అంశాలపై క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు మూడున్నర గంటలపాటు సమావేశమైన మంత్రివర్గం.. దాదాపు 20కిపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ఢిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణానికి మంత్రివర్గం పచ్చజెండా ఊపిందన్నారు. మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యువల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యుటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు అంగీకారం తెలిపింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్ల వ్యయానికి అంగీకారం తెలిపింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతికి పచ్చజెండా ఊపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో 21 కొత్త పోస్టులు సృష్టించేందుకు అంగీకారం తెలిపింది. రూ.2,540 కోట్లతో అమరావతిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. కృష్ణానది ఫ్లడ్ ప్రొటెక్షన్ పనులతో పాటు అమరావతిలోని సచివాలయం గ్లాస్ క్లాడింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పోలవరం ప్రాజెక్ట్ బాధితులకు గృహ యూనిట్ ఖర్చు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ వర్క్స్ కోసం రూ.798 కోట్ల ప్రణాళికతో పాటు ఉండవల్లి జోన్‌లో మౌలిక వసతుల కోసం రూ.580 కోట్ల ప్రణాళికకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. 220 కేవీ కేబుల్స్ రీరూటింగ్ పనులకు రూ.1,180 కోట్లు కేటాయించింది. ప్రకాశం జిల్లాలో ఇండస్ట్రియల్ హబ్‌కు భూమిని కేటాయించింది.

# రాష్ట్ర సంక్షేమం కోసం రాజశ్యామల యాగం

## - సొంతూరులో యాగం నిర్వహణపై మంత్రి పార్థసారథి

అమరావతి,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి రాజశ్యామల యాగం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పేర్లపై ప్రత్యేకంగా ఈ యాగాన్ని చేశారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని తన సొంత గ్రామమైన కారకంపాడులో రాజశ్యామల యాగాన్ని మంత్రి పార్థసారథి నిర్వహించారు. పెద్దఎత్తున హోమ గుండాన్ని నిర్మించి, పండితులతో యాగం జరిపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి కోరుకున్నారు. ఈ యాగంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మరోవైపు కూటమి శ్రేణులూ పెద్దఎత్తున తరలివచ్చారు. రాజశ్యామల యాగంతో మంత్రి పార్థసారథి స్వగ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.హిందూ సంప్రదాయాల ప్రకారం రాజకీయ విజయం, శత్రువులపై పైచేయి, అపారమైన జ్ఞానం, కీర్తి ప్రతిష్ఠల కోసం రాజశ్యామల యాగాన్ని చేస్తుంటారు. జ్ఞాన సరస్వతి రూపమైన రాజశ్యామల దేవిని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు ఈ యాగాన్ని చేస్తారు.





# పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 521 మార్కులు సాధించిన శైలజ

## - శైలజను అభినందించిన నాయకులు



తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్)

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మోదుగగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దూలపల్లి శైలజ 600 మార్కులకుగాను 521 మార్కులు సాధించి అద్భుత ప్రతిభను కనబరిచింది. ఈ పాఠశాల నుంచి మొత్తం 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా వారిలో 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. పాఠశాల స్థాయిలో అందరికంటే ఎక్కువ మార్కులు సాధించి పాఠశాల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టిన దూలపల్లి శైలజకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచులు ఏపూరి సత్యనారాయణ, కట్టా జానకిరామయ్య, తాడేపల్లిగూడెం సొసైటీ చైర్మన్ సిద్ధ వీర్రాజు, ఎంపీటీసీ సభ్యులు వెంకటరమణ, నాయకులు కర్నాటి పొలిరెడ్డి, చిటికెన తిరుపతిరావు, గుల్లపల్లి కొండలరావు, గుల్లపల్లి కొండరాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని టీజీ ఎన్పీడీసీఎల్ ఏడి పోడేటి అశోక్ అన్నారు. గురువారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ లో పదవి విరమణ చేసిన సీనియర్ లైన్ మెన్ ఎనబోతుల రామ్ మోహన్ కు హసన్ పర్తి మండల విద్యుత్ ఉద్యోగులు ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు హిమబిందు –రామ్ మోహన్ దంపతుల ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడి అశోక్ మాట్లాడుతూ రామ్మోహన్ టీఎస్ ఎన్పీడీసీఎల్ లో గత 33 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలందించి అంకితభావం, క్రమశిక్షణతో నిరాడంబర జీవితం గడిపిన మృదు స్వభావి స్నేహశీలి, అందరి శ్రేయోభిలాషి అని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదన్నారు. వారు జీవితాంతం ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అశోక్, ఏఈ లు శిరీష్ కుమార్, సత్యనారాయణ, తరుణ్, లైన్మెన్ లు రాజమౌళి, రవీందర్, రాజ్ కుమార్, రాజు, కిషన్ , వాజిద్, రమేష్, శ్రీను, విద్యుత్ ఉద్యోగులు, రౌతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుప్పం విమానాశ్రయానికి తొలగిని అడ్డంకులు

## - భూసేకరణపై పిటిషన్లు కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కుప్పం విమానాశ్రయ ప్రాజెక్టుకు పెద్ద ఊరట లభించింది. భూసేకరణపై కొనసాగుతున్న న్యాయపరమైన వివాదాలకు ముగింపు పలుకుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కుప్పం విమానాశ్రయం కోసం చేపట్టిన భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ముందుగా ఏపీ హై కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ ప్రాజెక్టు కోసం సుమారు 150 ఎకరాల భూమిని సేకరించేందుకు చిత్తూరు జిల్లా కలెక్టర్ జారీ చేసిన నాలుగు నోటిఫికేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చింది. భూమి అనుకూలతపై సరైన ఆధారాలు లేవంటూ చక్రపాణి రెడ్డి, ఇతరులు చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అనుబంధ పిటిషన్లు కూడా ముగిసినట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఉన్న న్యాయపరమైన అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఈ తీర్పుతో కుప్పం విమానాశ్రయ పనులు త్వరలోనే వేగవంతం కానున్నాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల పెరుగుదల వంటి అంశాలకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. కుప్పం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ, సమీప ప్రాంతాల ఆర్థిక వృద్ధి, టూరిజం అభివృద్ధి వంటి ప్రయోజనాలు కలగనున్నాయి.

# పాలకవర్గ సభ్యులు ధర్మ పరిరక్షణే ధ్యేయంగా సేవ చేయాలి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్)

హిందూధర్మ పరిరక్షణే ధ్యేయంగా నూతన పాలకమండలి సభ్యులు భక్తులకు సేవలు అందించాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. ద్వారకా తిరుమల దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పాలకవర్గంలో నియోజకవర్గంలోని పెంటపాడు గ్రామానికి చెందిన ఉభయగోదావరి జిల్లాల జనసేన వీరమహిళ కో ఆర్డినేటర్ కసిరెడ్డి మధులత పాలకమండలి సభ్యురాలిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారకాతిరుమల చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిందని, వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి భక్తులు భారీగా తరలి వస్తారని వారికి సులభంగా దైవదర్శనమయ్యే విధంగా పాలకవర్గం కృషి చేయాలన్నారు. తాను చిన్ననాటి నుంచి వెంకటేశ్వర స్వామి భక్తుడినని, స్వామి ఆశీస్సులతోనే తన జీవితంలో ఎన్నో విజయాలు సాధించానన్నారు. హిందువులందరూ వివిధ దేవుళ్ళు, దేవతల ఆశీస్సులతో సాధించిన విజయాలను బహిరంగంగా చెప్పాలన్నారు. మతం మారటం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. మతం మారడం అంటే తల్లికి ద్రోహం చేయడంతో సమానమని వ్యాఖ్యానించారు. ఫలానా మతంలో చేరితే ప్రయోజనాలు చేకూరుతాయని మోసపూరిత ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. నిత్య జీవితంలో ధర్మాచరణ ద్వారానే సత్ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు. మత ప్రచార మాయలో పడకుండా ఎవరి మత ధర్మాలను వారు పాటించాలని కోరారు. ప్రస్తుతం దేశంలో హిందూ ధర్మం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుందన్నారు. హిందూ సనాతన ధర్మ విశిష్టతను నేటి తరానికి అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయాల పాలకవర్గాలు, ధర్మకర్తలు సనాతన ధర్మ పరిరక్షణకు విశేషంగా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పట్టణంలో జనగణన-2027 సర్వే ప్రారంభం

## - పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 30 (నేషనలిస్ట్ వాయిస్)

తాడేపల్లిగూడెం పట్టణంలో జనగణన-2027 క్షేత్ర స్థాయి కార్యకలాపాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనగణన నిర్వహణ విధానం, ఇంటింటి సర్వేలో పాటించాల్సిన నియమాలు, డేటా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషనర్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు నియామక ఉత్తర్వుల ప్రతులు, జనగణన కిట్లు, గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ, జనగణన అనేది దేశాభివృద్ధికి, సంక్షేమ పథకాల రూపకల్పనకు మూలమని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వచ్చే జనగణన సిబ్బందికి ప్రజలంతా పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సరైన సమాచారం ఇవ్వడం ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరతాయన్నారు. జనగణన సిబ్బంది విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా, ఖచ్చితమైన సమాచారం సేకరించాలని ఆదేశించారు. ప్రజలు ఎటువంటి అపోహలకు గురికాకుండా, తప్పుడు ప్రచారాలను నమ్మకుండా జనగణన ప్రక్రియలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. జనగణన-2027 కోసం ఇంటికి వచ్చే సిబ్బందికి సరైన సమాచారం అందించి సహకరించాలని, సేకరించిన సమాచారాన్ని పూర్తి గోప్యంగా ఉంచుతామని వివరించారు.



ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ రవి సుధాకర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వీరమల్లు జగదీశ్వరరావు, పలువురు అధికారులు, జనగణన నోడల్ అధికారి, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగాల్‌లో బీజేపీకి ఇదే బెస్ట్ ఛాన్స్ మాట్రిజ్ డైరెక్టర్ విశ్లేషణ

**-మే 4న నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాలు-పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి ఇది అత్యుత్తమ అవకాశమన్న మనోజ్ కుమార్-తమిళనాడులో డీఎంకే తన పట్టును కొనసాగిస్తుందని వెల్లడి-అసోం ఎన్నికలు ఏకపక్షంగా మారాయని విశ్లేషణ**

(నేషనలిస్ట్ వాయిస్)



పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి ఇది అత్యుత్తమ అవకాశమని, అసోంలో ఎన్నికలు ఏకపక్షంగా మారాయని, తమిళనాడులో డీఎంకే తన ఆధిక్యాన్ని కొనసాగిస్తోందని మాట్రిజ్ న్యూస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మనోజ్ కుమార్ సింగ్ విశ్లేషించారు. కేవలం ఓటింగ్ శాతాన్ని బట్టి ఎన్నికల ఫలితాలను కచ్చితంగా అంచనా వేయలేమని ఆయన స్పష్టం చేశారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాలు మే 4న వెల్లడి కానున్న నేపథ్యంలో, ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి మంచి ఫలితాలు రావొచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "బెంగాల్‌లో బీజేపీకి ఇంతకంటే మంచి అవకాశం రాదు" అని ఆయన అన్నారు. వలస ఓటర్లు తమ పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారనే భయంతో పెద్ద సంఖ్యలో ఓటు వేయడానికి తిరిగి వచ్చారని, ఇది కూడా ఫలితాలపై ప్రభావం చూపించే అవకాశం ఉందని వివరించారు.అసోం ఎన్నికల గురించి మనోజ్ సింగ్ వివరిస్తూ.. "ఓట్ల శాతం, గెలిచే సీట్ల సంఖ్య అనేవి రెండు వేర్వేరు అంశాలు. ఓట్ల శాతంలో చిన్న మార్పు కూడా ఫలితాలను గణనీయంగా మార్చేస్తుంది" అని అన్నారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య పాస్‌పోర్ట్ విషయంలో కాంగ్రెస్ చేసిన ఆరోపణలు బెడిసికొట్టాయని, ఆ తర్వాత కాంగ్రెస్ నేత పవన్ ఖేరా అసోం విడిచి వెళ్లడం ఆ పార్టీ శ్రేణుల్లో నాయకత్వ బలహీనత అనే భావన కలిగించిందని తెలిపారు. డీలిమిటేషన్ తర్వాత రాష్ట్రంలో హిందూ–ముస్లిం రాజకీయ సమీకరణాలు కూడా గణనీయంగా మారాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# గుజరాత్ పోలీసుల అదుపులో మురుగన్ గ్యాంగ్

## గ్యాంగ్ సమాచారంతో మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో సోదాలు

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌ను గుజరాత్ పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు ఫెర్టిలిటీ సెంటర్లకు మురుగన్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నాయి. ఈ గ్యాంగ్ ఇచ్చిన సమాచారం మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో గుజరాత్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఆదిలాబాద్‌లో గత ఏడాది వరకు ఇటుకల బట్టీలో పని చేసిన మురుగన్, కేవలం ఒక్క ఏడాదిలోనే చైల్డ్ ట్రాఫికింగ్‌లో కింగ్‌పిన్‌గా ఎదిగాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. గత ఏడాది చైతన్యపురి కేసులో మురుగన్ పేరు వెలుగులోకి వచ్చింది. గత ఏడాది మూడు నెలల పాటు జైల్లో ఉన్న అతడు జూలైలో విడుదలయ్యాడు. ఆపై దేశవ్యాప్తంగా చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. అతడి భార్య కృష్ణవేణి మరో గ్యాంగ్‌ను నడుపుతున్నట్టు గుజరాత్ పోలీసులు గుర్తించారు. ఈ మురుగన్ గ్యాంగ్ ఒక్క ఏడాదిలోనే 25 మంది చిన్నారులను విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం మురుగన్ గ్యాంగ్ సభ్యులు గుజరాత్ పోలీసుల అదుపులో ఉన్నారు. వారి విచారణలో మురుగన్ గ్యాంగ్‌కు మూడు ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మురుగన్ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఫెర్టిలిటీ సెంటర్ల ప్రమేయానికి సంబంధించి పూర్తి స్థాయిలో గుజరాత్ పోలీసులు విచారణ చేపట్టారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని ప్రముఖ నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేశారని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నోవా సంస్థ నిర్వాహకులు క్లారిటీ ఇచ్చారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌కు.. తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ఫర్టిలిటీ సెంటర్లపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేయలేదని వెల్లడించారు. చట్టానికి అనుగుణంగా తాము క్లినిక్ సెంటర్లు నిర్వహిస్తున్నామని, క్లినికల్, ఎథికల్, లీగల్ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సోషల్ మీడియాలో తమ ఫర్టిలిటీ సెంటర్లపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు పూర్తి అవాస్తవమని, ఎలాంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు తమ సెంటర్లపై జరగలేదని వివరణ ఇచ్చారు. రోగులకు ఉత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఉద్యమంలో బీఆర్‌ఎస్‌తో కలిసి పనిచేశాం, కానీ పొత్తు పెట్టుకోలేదు: బీజేపీ ఎంపీ

- బీఆర్‌ఎస్ చచ్చిన పాములాంటిదన్న డాక్టర్ కె. లక్ష్మణ్
- ప్రజలు నమ్మకంతో ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శ
- బీజేపీ తెలంగాణలో అజేయశక్తిగా ఎదుగుతోందన్న లక్ష్మణ్

(నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమం సమయంలో బీఆర్‌ఎస్‌తో కలిసి పనిచేశామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ఒక చచ్చిపోయిన పాములాంటిదని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రతిపక్ష హోదా కల్పిస్తే, కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. సభకు రావడం లేదని, ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం లేదని అన్నారు. ప్రభుత్వంతో బీఆర్‌ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుందని ఆరోపించారు. రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు సాగుతున్నాయని అన్నారు. బీజేపీ తెలంగాణలో అజేయశక్తిగా ఎదుగుతోందని, కానీ ఆ పార్టీలు దొడ్డిదారిన అడ్డుకునే కుట్రలు చేస్తున్నాయని అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్‌ఎస్‌తో కలిసి ఉద్యమంలో పనిచేశామని అన్నారు. కానీ తాము ఎప్పుడూ ఎవరితో పొత్తు పెట్టుకోలేదని అన్నారు. స్థానిక ఎన్నికలైనా, మరే ఎన్నికైనా ఒంటరిగానే పోటీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులోనూ ఒంటరిగా పోటీ చేస్తామని పేర్కొన్నారు. నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని అయ్యాక తెలంగాణకు మొదటిసారి రాబోతున్నారని తెలిపారు. మే 10న పరేడ్ మైదానంలో జనాగ్రహ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# జిల్లాకో అరకు కాఫీ స్టాల్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు

విజయవాడ,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

రాష్ట్రంలో మహిళా సాధికారతకు 'పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ' (మెప్మా), నేటివ్ అరకు కాఫీ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో కుదిరిన ఈ ఎంవోయూ ద్వారా.. రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాంచైజ్ విధానంలో అరకు కాఫీ దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి జిల్లాలో రెండేళ్లలో రెండు అరకు కాఫీ షాపులు స్థాపించనున్నారు. మహిళలకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు కల్పించడం ఒప్పంద ప్రధాన లక్ష్యం. రూ.5.90 లక్షలతో ఓ దుకాణం, రూ.పది లక్షలతో మొబైల్ కాఫీ షాప్ వంటి రెండు మోడల్స్‌ను ఎంపిక చేశారు. పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాల కింద మహిళలకు రుణాలు, సబ్సిడీలు అందజేస్తారు.

# ధాన్యం కొనుగోళ్ల కోసం ఆందోళన

యాదాద్రి భువనగిరి,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యంపై బీఆర్‌ఎస్ ఆందోళన చేపట్టింది. తుర్కపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామస్తులు, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు తుర్కపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. చాటలతో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ధర్నాతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ..పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు

## - రూపాయి విలువ 95.07కు చేరిక

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతుండటంతో చమురు ధరలు భగ్గమంటున్నాయి. దాంతో మన సూచీలపై బేర్ పట్టు బిగించింది. దాంతో ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్ల వరకు నష్టపోయింది. ఉదయం సెన్సెక్స్ 868 పాయింట్లు పతనమై, 76,623 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 278 పాయింట్లు క్షీణించి, 23,899 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో బజాజ్ ÷నాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. ఎటర్నల్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రా టెక్ సిమెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. ఉదయం సెషన్‌లో తొలిసారి ఏకంగా 95.07 వద్ద ప్రారంభమై.. సరికొత్త జీవనకాల కనిష్ఠాన్ని తాకింది.

# మే2న నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

నగరంలోని పలు ప్రాంతాలకు మే 2వ తేదీన 24గంటల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం తలెత్తుతుందని వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌లో ఉన్న 1.36ఎంఎల్ సామర్థ్యం గల పాత బ్యాలెన్సింగ్ ట్యాంక్ శుభ్రపరిచే పనులను మే 2న ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు చేపట్టనున్నారు. ఈ పనుల నేపథ్యంలో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో లోప్రెజర్‌తో నీటిసరఫరా, గోషామహల్, కార్వాన్, గోల్కొండ, కవాడిగూడ, జూబ్లీహిల్స్ సర్కిళ్ల పరిధుల్లో సరఫరాలో అంతరాయాలు తలెత్తనున్నాయని తెలిపారు.

# 18 నెలల బాలుడికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్

## - ఉస్మానియా వైద్యులకు మంత్రి దామోదర అభినందన

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అరుదైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. గ్లైకోజెన్ స్టోరేజ్ సమస్యతో బాధపడుతున్న 18 నెలల బాలుడికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఉస్మానియా వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. 10 కిలోల బరువున్న బాబుకి లివర్ మార్పిడి చేశారు. తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి చిన్నారికి అమర్చారు. 14 గంటల పాటు క్లిష్ట శస్త్రచికిత్స కొనసాగింది. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తిగా ఉచితంగా డాక్టర్లు చికిత్స అందజేశారు. దేశంలో ప్రభుత్వ రంగంలో ఇలాంటి శస్త్రచికిత్సలు అత్యంత అరుదని డాక్టర్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా వైద్యుల బృందాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం, డాలర్ బలపడడం వంటి కారణాలతో బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వెళ్లిన బంగారం ధరలు ప్రస్తుతం తగ్గుతుండడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభిస్తోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,430గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,37,890గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,580గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,040గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదల నమోదు చేశాయి. కిలోకు వంద రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,54,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.రూ.2,64,900గా, బెంగళూరులో రూ.రూ.2,54,900 ఉంది.

# ఇక కొత్త ఆయుధంతో విరుచుకు పడతాం

## - అమెరికాకు ఇరాన్ నేవీ కమాండర్ హెచ్చరిక

టెహ్రాన్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

అమెరికా- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతోన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రు బలగాలపై త్వరలోనే కొత్త ఆయుధంతో విరుచుకుపడనున్నట్లు తెలిపారు. ఆ ఆయుధం అమెరికాను తీవ్రంగా భయపెడుతుందని హెచ్చరించారు. దిగ్బంధనాన్ని ఎత్తివేస్తేనే.. హర్మూజ్‌ను తెరుస్తామంటూ ఇరాన్ చేసిన ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (ఆనీనిజీటె ÷సబీపూ) తిరస్కరించారు. ఈ క్రమంలో ఇరాన్ నుంచి తాజా హెచ్చరికలు వచ్చాయి. 'అతిత్వరలో శత్రు బలగాలపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెట్టనుంది. అది వారి పక్కనే ఉంది. దానితో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని షారమ్ ఇరానీ పేర్కొన్నారు. అయితే, ఆ ఆయుధం ఏంటి అనే విషయాన్ని మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. హర్మూజ్ ను దిగ్బంధించి.. ఇరాన్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, చర్చలకు తీసుకురావాలనే అమెరికా వ్యూహాన్ని ఆయన కొట్టిపారేశారు. అమెరికాకు చెందిన విమాన వాహక నౌక యూఎస్‌ఎస్ అబ్రహాం లింకన్‌పై తమ దళాలు దాదాపు ఏడు క్షిపణులతో విరుచుకుపడ్డాయన్నారు. దీంతో అది కొన్ని రోజులు కార్యకలాపాలను నిర్వహించలేకపోయిందన్నారు. అమెరికా దిగ్బంధనం ఉన్నప్పటికీ.. నౌకలు కొన్ని తమ ఓడరేవుల నుంచి వెళ్తున్నాయన్నారు. మరికొన్ని వాటి గమ్యస్థానాలకు కూడా చేరుకుంటున్నాయని వెల్లడించారు. ఈసందర్భంగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తమ ప్రజల కోసం చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. శత్రువులు పశ్చాత్తాపం చెందేవరకు వారిని దెబ్బ కొడతామన్నారు.

# మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు

- మంగ్లీ సోదరుడి అకౌంట్‌కు డబ్బులు
- నిందితుడు రమావత్ మధు ట్రాన్స్‌ఫర్
- బ్యాంకర్లను వివరాలు కోరిన పోలీసులు

హైదరాబాద్,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోన్న మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది. సింగర్ మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు నిందితుడు రమావత్ మధు నగదు పంపినట్లు పోలీసులు గుర్తించారు. కేసు విచారణలో భాగంగా రమావత్ మధు అకౌంట్‌ను పరిశీలించగా.. మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు డబ్బులు పంపినట్లు తేలింది. మూడుసార్లు నగదు ట్రాన్స్‌ఫర్ అయినట్లు పోలీసులు గుర్తించారు. డబ్బులు పడిన రోజే ఖాతా నుంచి విత్ డ్రా చేసినట్లు నిర్ధారించారు. అయితే, ఎంత మేర నగదు ట్రాన్స్‌ఫర్ అయ్యిందో అధికారులు ఇంకా వెల్లడించలేదు.మరోవైపు రమావత్ మధు అకౌంట్‌ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం(ఈవోడబ్ల్యూ) సీజ్ చేసింది. రమావత్ మధు, హిమకాంత్‌రెడ్డి, శివ చౌహాన్‌కు చెందిన అకౌంట్ల పూర్తి వివరాలను ఇవ్వాలని సంబంధిత బ్యాంకులకు పోలీసులు లేఖ రాశారు. మరోవైపు నిందితులతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఈ కేసులో తమ పేర్లను అనవసరంగా లాగుతున్నారని మంగ్లీ, ఆమె సోదరుడు శివ చౌహాన్ ఆరోపిస్తున్నారు. కాగా, నిందితుడు రమావత్ మధు.. అధిక వడ్డీ పేరుతో వేల మంది నుంచి వందల కోట్ల రూపాయలు వసూలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు.

# రామాలయ నిర్మాణంపై పిటిషన్లు ఉపసంహరణ

అమరావతి,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడు రామాలయం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను వెనక్కి తీసుకున్నారు. ఏపీ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఆలయ నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ వేసిన పిటిషన్లను పిటిషనర్లు ఉపసంహరించుకున్నారు. రామాలయం నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నాయని ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. రామాలయం ఎ÷-లాన్‌తో పాటు ఆర్డీవో, ఎమ్ఆర్వో ఇచ్చిన అనుమతుల వివరాలను తెలిపారు. దీంతో 'రామాలయం నిర్మాణం చేసుకోవచ్చు కదా' అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ దశలో పిటిషనర్ల తరఫు న్యాయవాది జడ శ్రవణ్ మాట్లాడుతూ.. 'పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని' తెలిపారు. అయితే ఎ÷-లాన్‌ను సవాల్ చేస్తామని స్పష్టం చేశారు. పిటిషన్ ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని కోరగా.. అందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది.

# ఎసిబికి చిక్కిన లంచగొండి అధికారి

భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్30 (నేషనలిస్ట్ వాయిస్)

జిల్లాలోని ఓ ఫారెస్టు బీట్ అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. జిల్లాలోని గుండాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నడిమిగూడెం ఫారెస్టు బీట్ అధికారి బానోత్ నరేష్‌ను గురువారం రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. తన తండ్రికి ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల పోడు భూముల్లో అటవీ అధికారులు జోక్యం చేసుకోవద్దని కోరగా బీట్ అధికారి లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరించి బీట్ అధికారిని పట్టుకుని వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.



# ప్లేఆఫ్ రేసు నుంచి ముంబై అవుట్?



ఐపీఎల్ 2026 చాలా ఇంట్రస్టింగ్‌గా సాగుతోంది. బుధవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన 41వ హైఓల్టేజ్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. ఆరు వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. సొంత గడ్డపై ముంబై ఇండియన్స్‌కు నిరాశ తప్పలేదు. భారీ స్కోరు సాధించినప్పటికీ మ్యాచ్‌ను గెలవలేకపోయింది. వరుస పరాజయాలతో పాయింట్ల పట్టికలో ముంబై ఇండియన్స్ 9వ స్థానానికి పడిపోయి ప్లేఆఫ్ అవకాశాలను క్లిష్టతరం చేసుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 243 పరుగులు చేసింది. ఆ జట్టులో ర్యాన్ రికెల్టన్ వీరవిహారం చేశాడు. 123 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన దిగ్గజాలకు సాధ్యం కాని రికార్డును నమోదు చేశాడు. దీంతో కేవలం ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయి 244 పరుగుల లక్ష్యాన్ని ఎస్‌ఆర్‌హెచ్‌కు ఇచ్చింది. భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో హైదరాబాద్ తడబడుతుందని ముంబై భావించింది. కానీ ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ తమ మార్క్ ఆరంభాన్ని అందించారు. ముఖ్యంగా హెడ్ అయితే సిక్సర్స్‌తో ముంబై బౌలర్లను ఊచకోత కోశాడు. వరుస ఓవర్లలో వికెట్లు పడినా హైదరాబాద్ ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. ఆరంభాన్ని క్యాష్ చేసుకున్న హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా మిగతా పని పూర్తి చేశారు. ఇంకా 8 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో ముంబైని ఓడించారు. ఈ మ్యాచ్ హైదరాబాద్‌ను పాయింట్ల పట్టికలో మెరుగు పరిస్తే, ముంబైను 9వ స్థానంలో పడేసింది. ముంబై ఓటమికి ప్రధానంగా బౌలింగ్ వైఫల్యం, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీసుకున్న కొన్ని నిర్ణయాలు, క్యాచ్‌లు పట్టకపోవడం. కీలక సమయంలో ఒక డీఆర్ఎస్ విషయంలో పాండ్యా చేసిన పొరపాటు ముంబైకి విజయాన్ని దూరం చేసింది. దీంతో హెడ్ దూకుడుగా ఆడి స్కోర్‌బోర్డు పరుగులు పెట్టించాడు. అతని క్యాచ్‌లను కూడా మూడుసార్లు జారవిడిచారు. ముంబైకి ప్లే ఆఫ్ ఆశలు లేనట్టేనా అంటే చెప్పలేదు. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం రెండు మాత్రమే గెలిచింది. ఆ జట్టుకు కేవలం నాలుగు పాయింట్లు మాత్రమే ఉన్నాయి. టోర్నీలో ప్లేఆఫ్‌కు వెళ్లాలంటే మిగతా ఆరు మ్యాచ్‌లలో కచ్చితంగా అన్నీ గెలవాలి. 12 ఇప్పుడు నాలుగు మొత్తం 16 పాయింట్లో ప్లేఆఫ్ బెర్తు ఖరారు చేసుకోవచ్చు.



# నా సక్సెస్ సీక్రెట్ ఇదే!

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న అభిషేక్, తన అద్భుతమైన ఫామ్ వెనుక ఉన్న అసలు కారణాన్ని వెల్లడించాడు. ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు, తన టీమ్ మేట్ ట్రావిస్ హెడ్ ప్రభావం తన బ్యాటింగ్ శైలిపై చాలా ఎక్కువగా ఉందని అభిషేక్ పేర్కొన్నాడు. జియో స్టార్  తో జరిగిన సంభాషణలో అభిషేక్ తన మనసులోని మాటలను పంచుకున్నాడు. హెడ్ తన బ్యాటింగ్ అప్రోచ్ ను ఎలా మార్చాడో, మైదానంలో భయం లేకుండా ఎలా ఆడాలో నేర్పించాడో వివరించాడు. ట్రావిస్ హెడ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి రాకముందు నుండే తాను అతని ఆటను గమనిస్తున్నానని, దాదాపు ఏడాదిన్నర కాలంగా అతని బ్యాటింగ్ స్టైల్ తనను ఆకట్టుకుందని అభిషేక్ తెలిపాడు. అతను తన టీమ్ మేట్ అయినప్పుడు తాను చాలా సంతోషించానని, అతనితో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం ఒక గొప్ప అనుభవమని వెల్లడించాడు.  అతనితో మాట్లాడినప్పుడు మొదట అడిగింది అతని బ్యాటింగ్ మైండ్‌సెట్ గురించేనని, మూడు ఫార్మాట్లలోనూ అతను బౌలర్లపై ఎలా ఆధిపత్యం చెలాయిస్తాడో తెలుసుకోవాలని అనుకున్నానని అభిషేక్ చెప్పాడు. బ్యాటింగ్ విషయంలో ట్రావిస్ హెడ్ చాలా సింపుల్ ప్లాన్ ఫాలో అవుతాడని అభిషేక్ తెలిపాడు. "బంతిని జాగ్రత్తగా గమనించు, మొదటి బంతి నుండే బాదగలనని నీకు అనిపిస్తే ఏమాత్రం ఆలోచించకుండా షాట్ ఆడేయ్ అని హెడ్ నాకు సలహా ఇచ్చాడు. ఐపీఎల్ ప్రాక్టీస్ సెషన్లలో నేను అదే ఫాలో అయ్యాను. ఇప్పుడు నా మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయింది. బంతి నా జోన్ లో పడితే చాలు, మొదటి బంతి నుండే సిక్సర్ బాదడానికి ప్రయత్నిస్తున్నాను. ఈ అగ్రెసివ్ అప్రోచ్ వల్లే నేను పవర్ ప్లేలో ఎక్కువ రన్స్ చేయగలుగుతున్నాను" అని ఈ యంగ్ సెన్సేషన్ వివరించాడు. ప్రపంచంలోనే ఐపీఎల్ నంబర్ వన్ టీ20 లీగ్ అని అభిషేక్ కొనియాడాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దిగ్గజ ఆటగాళ్లతో కలిసి ఆడటం ఒక వరం లాంటిదని అభిప్రాయపడ్డాడు.

## సన్ రైజర్స్ నయా సంచలనం సలీల్ అరోరా



ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుస విజయాలతో దూసుకుపోతుంది. బుధవారం వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 244 పరుగుల లక్ష్యాన్ని 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ మ్యాచ్‌లో సన్ రైజర్స్ నయా సంచలనం సలీల్ అరోరా ఆఖరిలో వేగంగా ఆడి హైదరాబాద్ విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు అదరగొట్టే ఆటగాడు సలీల్ అరోరా దొరికాడు. వేలంలో రూ. 1.5 కోట్లకు కొనుగోలు చేసినప్పుడు అనేక అనుమానాలు వ్యక్తమైన ఈ అన్‌క్యాప్డ్ వికెట్‌కీపర్ కమ్ బ్యాటర్.. ఇప్పుడు తన ప్రదర్శనతో అందరికీ సమాధానం ఇచ్చాడు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్‌పై జరిగిన హై స్కోరింగ్ మ్యాచ్‌లో తన అద్భుత ఫినిషింగ్ ఇన్నింగ్స్‌తో జట్టుకు భారీ విజయాన్ని అందించాడు.  సీజన్ ప్రారంభంలో వరుసగా తక్కువ స్కోర్‌తో ఔట్ కావడం వల్ల సలీల్ అరోరాపై పలు విమర్శలు వచ్చాయి. అయితే ముంబై ఇండియన్స్‌తో జరిగిన 244 పరుగుల భారీ ఛేజ్‌లో ఈ యువ క్రికెటర్ తన సత్తా ఏంటో బయటపెట్టాడు. ఛేజింగ్‌లో 17వ ఓవర్లో నితీశ్ కుమార్ రెడ్డి  ఔటైన తరువాత క్రీజులోకి వచ్చిన ఈ ఆటగాడు విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగాడు.  కేవలం 10 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. ముఖ్యంగా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో అతడు కొట్టిన సిక్సర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతోంది. చివరి 18 బంతుల్లో 24 పరుగులు అవసరమైన సమయంలో అరోరా.. బుమ్రా బౌలింగ్ లో భారీ నో-లుక్ సిక్స్ కొట్టాడు. డీప్ స్క్వేర్ లెగ్ పైకి కొట్టి బంతి ఎక్కడికి వెళ్తుందో చూడకుండానే షాట్ పూర్తి చేశాడు సలీల్ అరోరా.  పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చెందిన సలీల్ అరోరా 2002 నవంబర్ 7న జన్మించాడు. అతడి తండ్రి రాకేష్ అరోరాకు ఓ చిన్న వ్యాపారం ఉంది. ఆయన కూడా ఓ మాజీ క్రికెటర్. ఆయన జిల్లా స్థాయిలో క్రికెట్ ఆడారు. అయితే.. కుటుంబ బాధ్యతల కారణంగా ఆయన మధ్యలోనే క్రికెట్‌ను వదిలి వ్యాపారంలోకి ప్రవేశించారు. అయినప్పటికీ ఆయనలోని క్రికెటర్ మాత్రం సజీవంగానే ఉన్నారు. అందుకే.. సలీల్ పుట్టినప్పుడు, తన కొడుకును ఒక క్రికెటర్‌గా చేయాలని నిర్ణయించుకున్నాడు.    23 ఏళ్ల సలీల్ తన తండ్రి కలను నెరవేరుస్తున్నాడు. గత సంవత్సరం సయ్యద్ ముస్తాక్ అలీ తొలిసారిగా వెలుగులోకి వచ్చాడు.



## అగ్రస్థానంపై కన్నేసిన ఆర్సీబీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేదికగా నేడు మరో రసవత్తపోరుకు రంగం సిద్ధమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టుతో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవాలని ఆర్సీబీ చూస్తుండగా.. మరో విజయాన్ని తమ ఖాతాలో వేసుకోని ప్లేఆఫ్స్‌కు మార్గం సుగమం చేసుకోవాలని గుజరాత్ జట్టు ప్లాన్ చేస్తోంది. ఐపీఎల్ పాయింట్ల పట్టిక ప్రకారం.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 6 గెలిచింది. ం1.919 నెట్ రన్ రేట్‌తో టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ఒకవేళ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో గెలిస్తే.. ఆర్సీబీ అగ్రస్థానానికి చేరుతుంది. ఆర్సీబీ ఆడిన గత 5 మ్యాచ్‌లను పరిశీలిస్తే 4 విజయాలు ఉండడం  విశేషం. అలాగే శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్ జట్టు ఆడిన 8 మ్యాచ్‌ల్లో 4 మ్యాచ్‌ల్లో విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో -0.475 నెట్ రన్ రేట్‌తో 5వ స్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గురువారం అనగా ఏప్రిల్ 30న, భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు జరుగుతుంది. టాస్ రాత్రి 7 గంటలకు ఉంటుంది. ఈ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ లేదా జియో హాట్‌స్టార్ వేదికలా ప్రత్యక్ష ప్రసారం చూడవచ్చు..



# ఐపీఎల్‌లో దుమ్మురేపుతున్న సన్‌రైజర్స్..

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తన అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తూ.. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తుంది. వరుసగా 5 విజయాలతో అదరగొట్టింది ఎస్‌ఆర్‌హెచ్ టీమ్. కేవలం మ్యాచ్‌ల్లో విజయాలతోనే కాకుండా.. వ్యక్తిగత అవార్డుల పరంగా కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు  ఆధిపత్యం చాటుతోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్ రేసుల్లో టాప్‌లో సన్‌రైజర్స్ నిలిచింది. బ్యాటింగ్ విభాగంలో స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 209.35 స్ట్రైక్ రేట్ తో 425 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు మంచి ఆరంభాలు అందిస్తున్నాడు. ఇక అభిషేక్ శర్మకు తోడుగా కాటేరమ్మ కొడుకు హెన్రిచ్ క్లాసెన్ కూడా సూపర్ ఫామ్‌తో అదరగొడుతున్నాడు. క్లాసెన్ కూడా 414 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతూ ఉన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో మిడిల్ ఓవర్లలో జట్టుకు స్థిరత్వాన్ని అందిస్తూ భారీ స్కోర్లను అందిస్తున్నాడు. మరోవైపు బౌలింగ్ విభాగంలో ఇషాన్ మలింగా కళ్లు చెదిరే ప్రదర్శనతో పర్పుల్ క్యాప్ రేస్‌లో మొదటి స్థానానికి దూసుకొచ్చాడు. 9 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్‌లో నిలిచాడు. అతని బౌలింగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. డెత్ ఓవర్లలో మలింగ వేసే యార్కర్లు, వేరియేషన్స్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాయి. అలాగే బౌలింగ్‌లో ఇషాన్ మలింగా తర్వాత భువనేశ్వర్ కుమార్, జోఫ్రా ఆర్చర్‌లు కూడా వికెట్ల వేటలో దూసుకొస్తున్నారు.



## రియాన్ పరాగ్ కు  భారీ షాకిచ్చిన బీసీసీఐ!

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ సిగరెట్ వివాదాన్ని బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది. అతడి మ్యాచ్? ఫీజులో 25శాతం కోత విధిస్తున్నట్లు పేర్కొంది. అలాగే పరాగ్ ఖాతాలో 1 డీమెరిట్ పాయింట్ కూడా చేర్చినట్లు తెలిపింది. ఈ మేరకు ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. పరాగ్ ఐపీఎల్ నిబంధనలు ఉల్లఘించినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.'పంజాబ్ కింగ్స్?తో మ్యాచ్?లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి కోడ్? 2.21ను రియాన్ పరాగ్ ఉల్లంఘించాడు. దీనిని లెవెల్ 1 తప్పిదంగా భావిస్తూ అతడి మ్యాచ్? ఫీజులో 25 శాతం కోత విధిస్తూ, 1 డీమెరిట్ పాయింట్ చేర్చుతున్నాం' అని ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ పేర్కొంది. పరాగ్ కూడా? తన తప్పును అంగీకరించినట్లు తెలిసింది. అలాగే మ్యాచ్ రిఫరీ అమిత్ శర్మ విధించిన ఫైన్?ను స్వీకరించాడు. కాగా, ఇటీవల ముల్లాన్?పుర్ వేదికగా పంజాబ్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో రియాన్ పరాగ్ చేసిన పని వివాదాస్పదం అయ్యింది.

# భోగిలో...కందుల సులోచనగా అనుపమ

టాలీవుడ్ నటుడు శర్వానంద్ కథానాయకుడిగా దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' . ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా తాజాగా ఈ సినిమా నుంచి కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అనుపమ కందుల సులోచనా రాణి అనే గ్రామీణ యువతిగా కనిపించబోతుంది. చేతిలో క్యారేజీ, మోదుగ ఆకులు పట్టుకుని ఉన్న పోస్టర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. 1960ల నాటి తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో ఈ సినిమా సాగబోతున్నట్లు సమాచారం. సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న ఈ హై-వోల్టేజ్ డ్రామాలో శర్వానంద్ ఊరమాస్ అవతారంలో కనిపిస్తుండగా, అనుపమ పరమేశ్వరన్ మరియు డింపుల్ హయాతీ ఫీమేల్ లీడ్స్ గా నటిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 28, 2026 న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.




# అగధలో మంజుల మనవరాలు జోవిక



ప్రముఖ సీనియర్ దర్శక నిర్మాత ఎమ్మెస్ రాజు ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. హారర్ జానర్‌లో రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమా ద్వారా తమిళ నటి వనితా విజయ్ కుమార్ కుమార్తె,అలనాటి మంజుల మనవరాలు జోవిక విజయ్ కుమార్ టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. చిత్రంలో ఆమె 'హరిణి' అనే పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తుండగా, దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ఆమెను ఒక తీవ్రమైన శక్తిగా అభివర్ణించారు మేకర్స్. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బాలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రావణ్ రెడ్డి 'సింహ'గా, కామాక్షి భాస్కర్ల 'మహాదేవి'గా నటిస్తుండగా, ఉల్కా గుప్తా, షిజు అబ్దుల్ రషీద్ వంటి తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ సినిమాకు సుమారు 45 నిమిషాల పాటు సాగే భారీ వీఎఫ్‌ఎక్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రానికి రాకేష్ వెంకటాపురం సంగీతాన్ని అందిస్తుండగా, నాని చమిడిశెట్టి ఛాయాగ్రహణం, జునైద్ సిద్ధిఖీ ఎడిటింగ్ మరియు రాజీవ్ నాయర్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ఓటిటిలోకి బైకర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'బైకర్' ఓటీటీలోకి రాబోతుంది. భారతదేశంలోనే మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం, థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఈ చిత్రం మే 1 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది. ఇక హిందీలో ఈ సినిమాను 'శర్వా' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. ఒక ప్రొఫెషనల్ బైక్ రేసర్ తన కెరీర్‌లో ఎదుర్కొనే సవాళ్లు, తండ్రి ఆశయాల కోసం అతను చేసే పోరాటాన్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారు. థియేటర్లలో మిశ్రమ స్పందన లభించినప్పటికీ, రేసింగ్ సీక్వెన్స్ మరియు టెక్నికల్ వాల్యూస్ పరంగా సినిమాకు మంచి ప్రశంసలు దక్కాయి.






# మెడికల్ మాఫియా బాగోతంపై దూత-2

ఓటీటీ ప్రపంచంలో డార్క్, రియలిస్టిక్ కథనాలకు పెరుగుతున్న ఆదరణ మధ్య దూత సీజన్ 2పై ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది. మొదటి సీజన్ జర్నలిజం బ్యాక్‌డ్రాప్‌లో సస్పెన్స్, హారర్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా ఈ సిరీస్, ఇప్పుడు పూర్తిగా కొత్త జానర్ వైపు మలుపు తిరగడం హాట్ టాపిక్‌గా మారింది. ఈసారి మేకర్స్ మెడికల్ మాఫియా వంటి సున్నితమైన అంశాన్ని ఎంచుకోవడం విశేషం. ఆరోగ్య రంగంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, మాఫియా నెట్వర్క్‌ను రియలిస్టిక్‌గా చూపించే ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం. దీంతో సిరీస్ మరింత డార్క్, గ్రిప్పింగ్ నేరేషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉంది. ఈ మార్పు వెనుక ప్రధాన బలం దర్శకుడు విక్రమ్ కె. కుమార్ విజన్ అని చెప్పాలి. థ్రిల్లర్ కథనాల్లో తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్న ఆయన, సీజన్ 1లో జర్నలిజం ప్రపంచంలోని అంధకార కోణాలను చూపించినట్లే, ఈసారి మెడికల్ రంగంలోని లోపాలను షాకింగ్ ఎలిమెంట్స్‌తో తెరపైకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఓటిటి ప్లాట్‌ఫార్మ్‌లలో ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్‌కు భారీ డిమాండ్ ఉంది. రియలిస్టిక్, డార్క్ కంటెంట్‌కు ప్రేక్షకులు ఎక్కువగా ఆకర్షితులవుతున్న నేపథ్యంలో, 'దూత 2' కూడా అదే ట్రెండ్‌ను క్యాష్ చేసుకునేలా రూపొందుతోంది. 'దూత' మొదటి సీజన్ మంచి రెస్పాన్స్ అందుకోవడంతో, రెండో సీజన్‌పై అంచనాలు సహజంగానే పెరిగాయి. ఈ సిరీస్‌లో ప్రధాన పాత్రలో నాగ చైతన్య నటించడం మరో ప్లస్ పాయింట్. ఆయన స్టార్ ఇమేజ్, కథలోని తీవ్రత కలిసి ప్రేక్షకులకు మరింత ఇంటెన్స్ అనుభూతిని అందించే అవకాశముంది.

# కల్కి మూవీలో నటంచడం లేదన్న జెడి




రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్‌ల కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి 2898ఏడీ' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న ఈ చిత్ర సీక్వెల్‌కు సంబంధించి గత కొద్దిరోజులుగా ఒక ఆసక్తికర వార్త నెట్టింట హల్చల్ చేస్తోంది. టాలీవుడ్ సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి ఈ రెండో భాగంలో ఒక కీలక పాత్ర పోషిస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతుంది. అయితే తాజాగా తన సినిమా 'గాయపడ్డ సింహం' ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన ఈ రూమర్లపై స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'కల్కి 2'లో తాను నటిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, ఇప్పటివరకు తాను ఎలాంటి షూటింగ్‌లోనూ పాల్గొనలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచారాన్ని కేవలం సరదాగా ఎంజాయ్ చేశానని చెబుతూ, ఆ వార్తలకు జేడీ స్వస్తి పలికారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సీక్వెల్‌లో ప్రభాస్ భైరవ, కర్ణ పాత్రలతో పాటు మరో విభిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల పాత్రల నిడివి ఈసారి మరింత ఎక్కువగా ఉంటుందని సమాచారం.

# ప్రళయ్ మూవీ పనుల్లో రణ్‌వీర్ బిజీ



'ధురంధర్ 2' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు నటుడు రణ్‌వీర్ సింగ్. ఈ సినిమా హిట్ తర్వాత గతంలో అంగీకరించిన కొన్ని సినిమాల నుంచి ఆయన వైదొలుగుతున్నారంటూ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ప్రళయ్' టీమ్ స్పందించింది. ఆయన ఈ సినిమా నుంచి వైదొలగలేదని స్పష్టం చేసింది. రణ్‌వీర్ సింగ్ హీరోగా జై మెహతా తెరకెక్కిస్తున్న చిత్రమిది. వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు కూడా ఇటీవల ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో టీమ్ స్పందిస్తూ.. 'రణ్‌వీర్, జై ఇద్దరూ 'ప్రళయ్' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. నిరంతరం చర్చలు జరుపుతూ స్క్రిప్ట్‌ను లాక్ చేశారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడని ఓ భారీ అద్భుతాన్ని తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది. ఆగస్టులో 'ప్రళయ్' షూటింగ్ ప్రారంభమవుతుంది' అని వెల్లడించింది. దీనికోసం హిందీ చిత్రాలలో మునుపెన్నడూ చూడనివిధంగా ఓ ప్రపంచాన్ని నిర్మించనున్నామని చిత్రబృందం తెలిపింది. ఇక 'ప్రళయ్' విషయానికి వస్తే.. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గతంలో ఆయన 'స్కామ్ 1992', 'లూటేరే' వంటి వెబ్‌సిరీస్‌లకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఇక, రణ్‌వీర్ 'డాన్ 3' నుంచి వైదొలిగినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# దృశ్యం-3 టీజర్ విడుదల

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'దృశ్యం 3' టీజర్ ఎట్టకేలకు విడుదలైంది. బుధవారం సాయంత్రం విడుదలైన ఈ టీజర్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ వీడియోలో గత రెండు భాగాలకు సంబంధించిన కీలక ఘట్టాలను గుర్తు చేస్తూనే, మూడో భాగంపై భారీ అంచనాలను పెంచేశారు దర్శకుడు జీతూ జోసెఫ్. గతంలో తన కుటుంబాన్ని రక్షించుకోవడానికి అత్యంత ధైర్యంగా, ప్రశాంతంగా ఎత్తుగడలు వేసిన జార్జ్ కుట్టీ, ఈసారి మాత్రం తీవ్రమైన భయంలో కనిపిస్తుండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 'ఇప్పుడు నాకు భయంగా ఉంది సార్.. నన్ను ఇంకెవరో గమనిస్తున్నారని అనిపిస్తోంది' అంటూ మోహన్‌లాల్ చెప్పే డైలాగ్ ఈసారి కథలో ఏదో పెద్ద ప్రమాదం పొంచి ఉందని సూచిస్తోంది. ఈ టీజర్‌లో మీనా, అన్సిబా, ఎస్తేర్ అనిల్ తో పాటు ఆశా శరత్ వంటి పాత పాత్రలన్నీ కనిపించి సందడి చేశాయి. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మోహన్‌లాల్ పుట్టినరోజైన మే 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ మూడవ భాగంతోనే సెన్సేషనల్ సిరీస్‌కు ముగింపు పలకనున్నట్లు తెలుస్తోంది. ఇక మలయాళ టీజర్ రావడంతో తెలుగులో విక్టరీ వెంకటేష్ నటించే రీమేక్ ఎప్పుడుంటుందా అని టాలీవుడ్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656